teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 2 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శనివారం | 31 మే 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు

జిల్లాల్లో జరిగే వేడుకల కోసం ప్రభుత్వం ప్రత్యేక ఆదేశాలు

32 జిల్లాలకు ప్రతినిధుల నియామకం

ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ



## ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై తెలంగాణ సర్కార్ నజర్



02

75% హాజరు ఉంటేనే అర్హత

విద్యా నాణ్యత పెంపునకు కీలక అడుగు

ఉన్నత విద్యలో నూతన మార్పుకు శ్రీకారం

విద్యార్థులలో క్రమశిక్షణ పెంపొందించడమే లక్ష్యం

వీసీల సమావేశంలో ఈ మేరకు స్పష్టం

వచ్చే విద్యా సంవత్సరం నుంచే అమలు

## ఇది డాడీ.. డాటర్, సిస్టర్.. బ్రదర్ సమస్య



దానిపై బీజేపీ నేతలెవరూ స్పందించొద్దు

ఎమ్మెల్సీ కవితపై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు




# వర్షం హెచ్చరిక

## రాబోయే వర్షాలతో రైతులు, ప్రజలు జాగ్రత్త

విత్తనాలు వేయడానికి ముందు వాతావరణాన్ని పరిశీలించాలి

లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

మరో 48 గంటల్లో తెలంగాణలో నైరుతి రుతుపవనాల ప్రభావం

అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారే అవకాశం

క్రమ క్రమంగా ముందుకు సాగుతున్న రుతుపవనాలు

గంటకు 30-40 కి.మీ వేగంతో ఈదురుగాలులకు అవకాశం

రాబోయే వర్షపాతంపై భారత వాతావరణ శాఖ సూచనలు

తెలంగాణ రాష్ట్రంలో నైరుతి రుతుపవనాల ప్రవేశం, బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం, మరియు రాబోయే వర్షపాతంపై భారత వాతావరణ శాఖ తాజా వివరాలను విడుదల చేసింది. రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచించింది.

02




## ఇందిరమ్మ ఇళ్లకు ఎంపికైన 2.10 లక్షల లబ్ధిదారులు



జూన్ 10 లోగా మిగతా లబ్ధిదారుల లిస్టు రెడీ

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడి

.. వివరాలు 2లో

## బక్రీద్ నేపథ్యంలో డీజీపీ జితేందర్ రెడ్డి కీలక ఆదేశాలు



పండగ నేపథ్యంలో ఉన్నతాధికారులతో సమీక్షా

.. వివరాలు 2లో




## అందాల కిరీటం రేసులో మిగిలింది నలుగురు

నేడే మిస్ వరల్డ్ ఫైనల్

.. వివరాలు 2లో

## కెసిఆర్ హయంలో రాష్ట్రానికి రూ.3.5 లక్షల కోట్ల పెట్టుబడులు

మాజీ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్

బ్రిడ్జ్ ఇండియా వీక్-2025 సదస్సులో కేటీర్ వాఖ్యలు



తెలంగాణ బ్యూరో, మే 30 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్ పాలనలో తెలంగాణకు రూ. 3.5 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చాయని ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. లండన్ లో జరుగుతున్న బ్రిడ్జ్ ఇండియా వీక్-2025 సదస్సులో శుక్రవారం కేటీఆర్ పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2014-2023 మధ్య బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రానికి రూ. 3.5 లక్షలకు పైగా పెట్టుబడులు తీసుకు వచ్చామని వెల్లడించారు.

మిగతా 2 లో



## ఆపరేషన్ కగార్ పేరిట బీజేపీ దుశ్చర్యలు

కేంద్రంపై ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపణలు

మంచిర్యాల, మే 30 (తీన్మార్ న్యూస్): కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరిట దుశ్చర్యలకు పాల్పడుతుందని తెలంగాణజాగృతి అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆరోపించారు. శుక్రవారం మంచిర్యాలలో

మిగతా 2 లో




## మిస్ ఇంగ్లండ్ ఆరోపణలపై ముగిసిన విచారణ

ఈ మేరకు ప్రకటించిన తెలంగాణ ప్రభుత్వం

లండన్‌లో కేసు వేసిన మిస్ వరల్డ్ నిర్వాహకులు

ఆమెపై యూకే ప్రభుత్వమే చర్యలు తీసుకుంటుంది

తెలంగాణ స్పెషల్ చీఫ్ సెక్రటరీ స్పష్టం

హైదరాబాద్, మే 30 (తీన్మార్ న్యూస్): మిస్ ఇంగ్లండ్ మిల్లా మ్యాగీ సంచలన ఆరోపణల వ్యవహారంపై విచారణ ముగిసిందని తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. ఈ అంశంపై తెలంగాణ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ శుక్రవారం మాట్లాడారు. మిస్ ఇంగ్లండ్ మ్యాగీపై తెలంగాణ ప్రభుత్వ విచారణ ముగిసింది. అయితే ఆమె విషయంలో ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకోదు. మిస్ వరల్డ్ నిర్వాహకులు లండన్‌లో కేసు వేశారు. ఆమెపై యూకే ప్రభుత్వమే లీగల్ చర్యలు

మిగతా 2 లో



## 2014 - 2023 సినిమాలకు గద్దర్ అవార్డులు

ప్రకటించిన ఎఫ్డీసీ ఛైర్మన్, నటుడు మురళీ మోహన్

.. వివరాలు 7లో

## గ్రామ పాలనాధికారుల భర్తీ ప్రక్రియ వేగవంతం

త్వరితగతిన ఏర్పాటుకు చేసేందుకు రంగం సిద్ధం

పరీక్ష ఫలితాలను ప్రకటించడం గమనార్హం




తెలంగాణ బ్యూరో, మే 30 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ రెవెన్యూ పాలనను త్వరితగతిన ఏర్పాటు చేసేందుకు రంగం సిద్ధం చేసింది. గ్రామ పాలనాధికారుల పోస్టులను భర్తీ చేసేందుకు ప్రక్రియను వేగవంతం చేసింది. పూర్వపు

మిగతా 2 లో

## ఈటెల బీజేపీలో ఉంటూ బీఆర్ఎస్ కోసం పని చేస్తున్నారు

బీఆర్ఎస్, బీజేపీ ఒప్పందాన్ని కవిత బహిర్గతం చేశారు

బీజేపీ నేతలపై టీపీసీసీచీఫ్ మహేష్ గౌడ్ తీవ్ర ఆరోపణలు



హైదరాబాద్, మే 30 (తీన్మార్ న్యూస్): బీఆర్ఎస్, బీజేపీ ఒప్పందాన్ని ఎమ్మెల్సీ కవిత బహిర్గతం చేశారంటూ టీపీసీసీచీఫ్ మహేష్ గౌడ్ ధ్వజమెత్తారు. కేసీఆర్, కిషన్ రెడ్డిల లోపాయకారి ఒప్పందంతోనే బండి సంజయ్ ను రాష్ట్ర అధ్యక్ష పదవి నుంచి తప్పించారంటూ విమర్శలు గుప్పించారు

మిగతా 2 లో

## ఏషియన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌గా హైదరాబాద్ అమ్మాయి

26వ ఛాంపియన్‌షిప్ నందిని అగసరకు గోల్డ్ మెడల్




02

# వర్షం హెచ్చరిక





హైదరాబాద్, మే 30 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో నైరుతి రుతుపవనాల ప్రవేశం, బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావం, మరియు రాబోయే వర్షపాతంపై భారత వాతావరణ శాఖ తాజా వివరాలను విడుదల చేసింది. రైతులు, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని వాతావరణ శాఖ సూచించింది. పశ్చిమం వైపు నుంచి వస్తున్న చల్లని గాలులు, రాజస్థాన్ పై ఉన్న ద్రోణి ఇవన్నీ నైరుతీ రుతుపవనాలు విస్తరించేందుకు అనుకూల పరిస్థితులను కల్పిస్తున్నాయని ఐఎండీ తెలిపింది. తెలంగాణలో ఉదయం 11 గంటల వరకు ఉత్తర తెలంగాణలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయి. ఆ తర్వాత సాయంత్రం 5 తర్వాత తెలంగాణలో అక్కడక్కడా మోస్తరు వర్షాలు కురుస్తాయి. ఒకటి రెండు చోట్ల భారీ వర్షాలు కూడా కురుస్తాయి. మొత్తంగా నేడు వాతావరణం చల్లగా ఉంటుంది. వాయుగుండం రెండు రోజుల్లో బలహీనపడే అవకాశం కనిపిస్తోంది అయినా ఏపీ, తెలంగాణలో వర్షాలు మరో వారం కంటిన్యూ అయ్యే ఛాన్స్ ఉంది. పశ్చిమం నుంచి మేఘాలు భారీగా వస్తున్నాయి. అలాగే తూర్పు వైపున కూడా చాలా మేఘాలు పోగై ఉన్నాయి. ఇవన్నీ తెలుగు రాష్ట్రాలకు వచ్చే అవకాశాలు ఉన్నాయి.

**నైరుతి రుతుపవనాల పురోగతి:**

భారత వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, నైరుతి రుతుపవనాలు తెలంగాణలోకి ప్రవేశించడానికి అనుకూలమైన పరిస్థితులు ఏర్పడ్డాయి. సాధారణంగా జూన్ మొదటి వారంలో రాష్ట్రంలోకి ప్రవేశించే రుతుపవనాలు, ఈసారి కొన్ని ప్రాంతాల్లో ముందుగానే ప్రభావం చూపనున్నాయి. రుతుపవనాలు ఇప్పటికే కేరళను తాకి, క్రమంగా ముందుకు సాగుతున్నాయి. రాబోయే 24 నుండి 48 గంటల్లో తెలంగాణలోని కొన్ని ప్రాంతాల్లో నైరుతి రుతుపవనాల ప్రభావం స్పష్టంగా కనిపించే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

**వాయుగుండ అల్పపీడన ప్రభావం:**

ప్రస్తుతం బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడి వాయుగుండంగా మారే అవకాశం ఉందని %×వీణ% నివేదించింది. దీని ప్రభావంతో తెలంగాణలో విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ వాయుగుండం రాష్ట్రంలోని వాతావరణ పరిస్థితులపై గణనీయమైన ప్రభావాన్ని చూపనుంది.

**రాష్ట్రంలో వర్షపాతం అంచనాలు:**

జూన్ 1 – జూన్ 3 వరకు: రాష్ట్రంలోని పలు జిల్లాల్లో తేలికపాటి నుండి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ముఖ్యంగా ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ, ఖమ్మం జిల్లాలతో పాటు, ఇతర ప్రాంతాల్లో కూడా వర్షాలు పడవచ్చు.

జూన్ 4 నుండి: వాయుగుండం మరింత బలపడటం, నైరుతి రుతుపవనాల ప్రభావం వల్ల రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు విస్తరించే అవకాశం ఉంది. కొన్ని చోట్ల భారీ వర్షాలు కూడా కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

గాలి వేగం: వర్షాలతో పాటు గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

**ప్రజలకు, రైతులకు సూచనలు:**

రైతులు: విత్తనాలు వేయడానికి ముందు వాతావరణ పరిస్థితులను పూర్తిగా పరిశీలించి, వాతావరణ శాఖ అందించే సూచనలను పాటించాలి. ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు కోరారు.

పట్టణ ప్రాంత ప్రజలు: లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. మురుగునీటి పారుదల వ్యవస్థలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి.

ప్రయాణికులు: భారీ వర్షాల సమయంలో ప్రయాణాలకు దూరంగా ఉండాలని, అత్యవసరమైతే జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

భారత వాతావరణ శాఖ పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తూ ఎప్పటికప్పుడు తాజా సమాచారాన్ని అందిస్తుందని తెలిపింది. ప్రజలు అధికారిక ప్రకటనలను మాత్రమే నమ్మాలని, వదంతులను వ్యాప్తి చేయవద్దని కోరింది. తదుపరి వివరాల కోసం IMD వెబ్‌సైట్ లేదా అధికారిక సమాచార మార్గాలను అనుసరించగలరని భారత వాతావరణ శాఖ తెలిపింది.

## అందాల కిరీటం రేసులో మిగిలింది నలుగురు

హైదరాబాద్, మే 30 (తీన్మార్ న్యూస్): అందాల పోటీలో చివరిగా మిగిలిన నలుగురిలో ఆసియా, ఓషియానా నుంచి నందిని గుప్తా, ఆఫ్రికా ఖండంలోని నమీబియా మిస్ సెల్మా కమాన్య, అమెరికా నుంచి మార్టినిక్ అరేలీ, యూరప్ నుంచి జాస్మిన్ గెర్హార్డ్ కిరీటం రేసులో నిలిచారు. అలాగే మిగతా 20 మంది అందగత్తెల్లో అనుది గుణ శేఖర్ (శ్రీలంక), సుదత చువాంగ్రీ (థాయిలాండ్), కియానా టోమియా (జపాన్), ఇస్సీ ప్రిన్సెస్ ( ఆఫికా), జోమాలిస్ జాన్సన్ (సౌత్ ఆఫ్రికా), సెల్మా కమాన్య (మిబియా), నటషా న్యో నోజ్ (ఉగాండ), సిల్వియాడో గ్రాంంచెల్ (జర్మనీ), షార్లె గ్రాంట్ (ఇంగ్లాండ్), యానివా గోమెర్ (అమెరికా), జెస్సికా సెడ్రోమి (బ్రెజిల్), జోలికా సామ్యల్ (కెప్మాన్ ) తదితరులు ఉన్నారు. ఖండాంతర పోటీలో చివరిగా మిగిలిన నలుగురిలో ఆసియా, ఓషియానా నుంచి నందిని గుప్తా, ఆఫ్రికా ఖండంలోని నమీబియా మిస్ సెల్మా కమాన్య, అమెరికా నుంచి మార్టినిక్ అరేలీ, యూరప్ నుంచి జాస్మిన్ గెర్హార్డ్ కిరీటం రేసులో నిలిచారు. అలాగే మిగతా 20 మంది అందగత్తెల్లో అనుది గుణ శేఖర్ (శ్రీలంక), సుదత చువాంగ్రీ (థాయిలాండ్), కియానా టోమియా(జపాన్), ఇస్సీ ప్రిన్సెస్ ( ఆఫికా), జోమాలిస్ జాన్సన్ (సౌత్ ఆఫ్రికా), సెల్మా కమాన్య (మిబియా), నటషా న్యో నోజ్ (ఉగాండ), సిల్వియాడో గ్రాంంచెల్ (జర్మనీ), షార్లె గ్రాంట్ (ఇంగ్లాండ్), యానివా గోమెర్ (అమెరికా), జెస్సికా సెడ్రోమి (బ్రెజిల్), జోలికా సామ్యల్ (కెప్మాన్ ) తదితరులు ఉన్నారు.

మిస్ వరల్డ్ ఫైనల్ కార్యక్రమం శనివారం (మే 31న) హైదారాబాద్ హైటెక్స్ నుంచి ప్రపంచ వ్యాప్తంగా సోనీ లివ్, మిస్ వరల్డ్ యూ ట్యూబ్ ఛానెల్ లో ప్రత్యక్ష ప్రసారం చేయబడతుంది, ప్రపంచ వ్యాప్తంగా 72 వ మిస్ వరల్డ్ ఎంపిక కార్యక్రమం ఒక మరపురాని సాయంత్రంగా మిగిలిపోనుంది.

## మిస్ ఇంగ్లండ్ ఆరోపణలపై ముగిసిన విచారణ


మొదటి పేజీ తరువాయి

తీసుకుంటుంది అని జయేష్ రంజన్ స్పష్టం చేశారు. వ్యక్తిగత, నైతిక కారణాలను చూపుతూ హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న మిస్ వరల్డ్ 2025 పోటీల నుంచి నిష్క్రమిస్తూ మిల్లా మ్యాగీ స్వదేశానికి తిరిగి వెళ్లిపోయారు. ఆపై ఆమె బ్రిటిష్ టాబ్లాయిడ్ ది సన్‌తో మాట్లాడుతూ సంచలన ఆరోపణలు చేశారు. 'హైదరాబాద్‌లో ఉన్న సమయంలో ధనవంతులైన పురుష స్పాన్సర్లను అలరించాలనడంతో ఎంతో ఒత్తిడికి గురయ్యా. తెలంగాణపై గౌరవం పెరిగింది. అక్కడి అతిథ్యం బాగుంది. కానీ, మేం పోటీలకు వచ్చామో, దేనికొచ్చామో అర్థం కాలేదు.. ఇవేం పోటీలు.. అని ఆమె అన్నట్లు సదరు టాబ్లాయిడ్ కథనం ఇచ్చింది. అయితే, మిస్ వరల్డ్ ఆర్గనైజేషన్ ఛైర్మన్, సీఈఓ జూలియా మోర్లీ ఈ ఆరోపణలను ఖండించారు. తన తల్లి అనారోగ్యం కారణంగా కుటుంబ అత్యవసర పరిస్థితి ఏర్పడిందని, అందుకే ఆమె పోటీ నుండి వైదొలగాలని అభ్యర్థించారని తెలిపారు. మిస్ వరల్డ్ పోటీలు.. గౌరవం, బ్యూటీ విత్ ఏ పర్పస్ విలువలకు కట్టుబడి ఉంది అని స్పష్టం చేశారు. అయితే ఈ వ్యవహారంపై తెలంగాణాలో రాజకీయ దుమారం రేగింది. ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని లక్ష్యంగా చేసుకుని తీవ్ర విమర్శలు గుప్పించాయి. దీంతో ప్రభుత్వం విచారణకు ఆదేశించింది.

## కెసిఆర్ హయంలో రాష్ట్రానికి రూ.3.5 లక్షల కోట్ల పెట్టుబడులు

ఈ పెట్టుబడుల ద్వారా రాష్ట్రానికి వచ్చిన ఐటీ కంపెనీలతో 10 లక్షలమంది యువతకు ఉద్యోగావకాశాలు కల్పించామని అన్నారు. ఐటీ ఎగుమతులు రూ. 57,258 కోట్ల నుంచి రూ. 2.41 లక్షల కోట్లకు చేరాయని తెలిపారు. హైదరాబాద్ బెంగళూరును అధిగమించి టెక్నాలజీ ఉద్యోగాల్లో అగ్రస్థానంలో నిలిచిందని ప్రకటించారు. ఈజ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ లో రాష్ట్రాన్ని దేశంలోనే అగ్రగామిగా నిలిపామని పేర్కొన్నారు. తమ పాలనలో తీసుకువచ్చిన %ూఏూూూ% పారిశ్రామిక విధానం, ఎలక్ట్రిక్ వాహన విధానం, తెలంగాణ మొబిలిటీ వ్యాలీ వంటి విధానాల ద్వారా ఈ ఘనత సాధ్యం అయిందని తెలిపిన కేటీఆర్. ప్రపంచంలోనే టాప్ 5 ఎంఎన్సీ కంపెనీలు అయిన గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, మెటా వంటి కంపెనీలు తెలంగాణలో తమ అతిపెద్ద క్యాంపస్ లు నెలకొల్పాయని తెలియజేశారు. ఈ సదస్సు భారత్-యూకే వాణిజ్య సంబంధాలను బలోపేతం చేయడంలో తెలంగాణ పాత్ర పోషిస్తుందని ఆశిస్తున్నట్టు కేటీఆర్ పేర్కొన్నారు.

## ఆపరేషన్ కగార్ పేరిట బీజేపీ దుశ్చర్యలు



మొదటి పేజీ తరువాయి


పర్యటించిన ఆమె మీడియాతో మాట్లాడారు. మావోయిస్టు పార్టీ జనరల్ సెక్రటరీ నంబాల కేశవరావు ( %చీఞఎఞశ్రీఞ ఖవయిఞజతీఞశీ% ) ఎన్‌కౌంటర్‌లో మృతి చెందితే కనీసం మానవత్వాన్ని చూపించకుండా, మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు ఇవ్వకుండా బీజేపీ సంస్కారాన్ని కోల్పోయిందని విమర్శించారు. కగార్‌ను ఆపాలని పదేపదే కోరినా స్పందించకుండా మారణకాండను కొనసాగించడం దుర్మార్గమైన చర్య అని అన్నారు . ఇటీవల నిర్వహించిన సరస్వతి పుష్కరాల్లో స్థానిక ఎంపీ గడ్డం వంశీని ఆహ్వానించకపోవడాన్ని ఆమె తీవ్రంగా ఖండించారు. గతంలో యాదగిరిగుట్టలో కూడా రేవంత్ రెడ్డి కుటుంబాన్ని ఆసనాలలో కూర్చుండబెట్టి , డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కను కింది ఆసనాలలో కూర్చోబెట్టి అవమానించారని దుయ్యబట్టారు. అనంతరం ఇటీవల మృతి చెందిన సీనియర్ జర్నలిస్టు మునీర్ కుటుంబ సభ్యులను ఆమె పరామర్శించారు.

## ఫీజు రీయింబర్స్‌మెంట్‌పై తెలంగాణ సర్కార్ నజర్



హైదరాబాద్, మే 30 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉన్నత విద్యా సంస్థల్లో అమలుచేస్తున్న ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకంపై ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. విద్యా సంవత్సరంలో కనీసం 75 శాతం హాజరు లేని విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించదని తాజాగా ఆయా యూనివర్సిటీల ఉపకులపతులతో (వీసీలు) నిర్వహించిన సమావేశంలో స్పష్టం చేశారు. రాష్ట్ర ఉన్నత విద్యామండలి కార్యాలయంలో ఛైర్మన్ బాలకిష్టారెడ్డి ఆధ్వర్యంలో ఈ సమావేశం నిర్వహించారు. ఏడు యూనివర్సిటీల వీసీలతో ఈ సమావేశం జరిగింది. ఈ నేపథ్యంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం పేద మరియు మధ్యతరగతి విద్యార్థులకు ఉన్నత విద్యను అందించడంలో ఎంతగానో తోడ్పడుతోంది. అయితే, ఈ పథకం దుర్వినియోగాన్ని అరికట్టడం మరియు విద్యార్థులలో క్రమశిక్షణ, అకడమిక్ నిబద్ధతను పెంపొందించడం లక్ష్యంగా ఈ నూతన నిబంధనను ప్రవేశపెట్టినట్లు ఉన్నత విద్యాశాఖ వర్గాలు వెల్లడించాయి. తాజా నిర్ణయం ప్రకారం, ఏ విద్యార్థి అయితే విద్యా సంవత్సరంలో 75 శాతం కంటే తక్కువ హాజరును కలిగి ఉంటారో, వారికి ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తించదు. ఈ నిబంధన రాబోయే విద్యా సంవత్సరం నుండి అమలులోకి వస్తుందని సమావేశంలో నిర్ణయించారు. దీనివల్ల విద్యార్థులు తరగతులకు క్రమం తప్పకుండా హాజరయ్యేలా ప్రోత్సహించడం మరియు ఉన్నత విద్య నాణ్యతను మెరుగుపరచడం సాధ్యమవుతుందని ప్రభుత్వం భావిస్తోంది. ఈ సమావేశంలో వివిధ యూనివర్సిటీల వీసీలు, ఉన్నత విద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు. విద్యార్థులు ఈ నూతన నిబంధనను దృష్టిలో ఉంచుకుని తరగతులకు తప్పనిసరిగా హాజరుకావాలని ప్రభుత్వం సూచించింది.

## 2014 - 2023 సినిమాలకు గద్దర్ అవార్డులు



హైదరాబాద్, మే 30 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ప్రభుత్వం 2014 నుంచి 2023 వరకు విడుదలైన సినిమాలకు గద్దర్ అవార్డులను శుక్రవారం ప్రకటించింది. ఎఫ్డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్ రాజుతో కలిసి సీనియర్ నటుడు మురళీ మోహన్ ఈ అవార్డులను ప్రకటించారు. 2014 నుంచి 23 వరకు ఏడాదికి ఒకటి చొప్పున బెస్ట్ ఫిల్మ్స్ పురస్కారాలు ప్రకటించారు. 2014 జూన్ 2 నుంచి సెన్సార్ అయిన మూవీస్ లిస్ట్లో తీసుకున్నారు. ప్రతి ఏటా 3 సినిమాలకు అవార్డులు ప్రకటించారు.

**బెస్ట్ ఫిల్మ్స్ ఇవే..**

2014 బెస్ట్ ఫిల్మ్స్ - రన్ రాజా రన్ (ఫస్ట్), పాఠశాల (సెకండ్), అల్లుడు శీను (థర్డ్)

2015 బెస్ట్ ఫిల్మ్స్ - రుద్రమదేవి (ఫస్ట్), కంచె (సెకండ్), శ్రీమంతుడు (థర్డ్)

2016 బెస్ట్ ఫిల్మ్స్ - శతమానంభవతి (ఫస్ట్), పెళ్లిచూపులు (సెకండ్), జనతాగ్యారేజ్ (థర్డ్)

2017 బెస్ట్ ఫిల్మ్స్ - బాహుబలి 2 (ఫస్ట్), ఫిదా (సెకండ్), ఘాజీ (థర్డ్)

2018 బెస్ట్ ఫిల్మ్స్ - మహానటి (ఫస్ట్), రంగస్థలం (సెకండ్), కేరాఫ్ కంచరపాలెం (థర్డ్)

2019 బెస్ట్ ఫిల్మ్స్ - మహర్షి (ఫస్ట్), జెర్సీ (సెకండ్), మల్లేశం (థర్డ్)

2020 బెస్ట్ ఫిల్మ్స్ - అల వైకుంఠపురములో (ఫస్ట్), కలర్ ఫోటో (సెకండ్), మిడిల్ క్లాస్ మెలోడీస్ (థర్డ్)

2021 బెస్ట్ ఫిల్మ్స్ - ఆర్ఆర్ఆర్ (ఫస్ట్), అఖండ (సెకండ్), ఉప్పెన (థర్డ్)

2022 బెస్ట్ ఫిల్మ్స్ - సీతారామం (ఫస్ట్), కార్తికేయ 2 (సెకండ్), మేజర్ (థర్డ్)

2023 బెస్ట్ ఫిల్మ్స్ - బలగం (ఫస్ట్), హనుమాన్ (సెకండ్), భగవంత్ కేసరి (థర్డ్)

**స్పెషల్ జ్యూరీ అవార్డ్స్**

అలాగే, ఎన్టీఆర్ అవార్డుకు బాలకృష్ణ, పైడి జయరాజ్ అవార్డుకు మణిరత్నం, బీఎన్ రెడ్డి అవార్డుకు డైరెక్టర్ సుకుమార్, నాగిరెడ్డి చక్రపాణి అవార్డుకు అట్లూరి పూర్ణచంద్రరావు, కాంతారావ్ ఫిల్మ్ అవార్డుకు విజయ్ దేవరకొండ, రఘుపతి వెంకయ్య అవార్డుకు యండమూరి వీరేంద్రనాథ్లను ఎంపిక చేసినట్లు చెప్పారు. దాదాపు 14 ఏళ్ల తర్వాత గద్దర్ అవార్డులను తెలంగాణ ప్రభుత్వం ప్రకటించింది. 2024 ఏడాదికి సంబంధించి గద్దర్ అవార్డులను గురువారం ఎఫ్డీసీ ఛైర్మన్ దిల్ రాజుతో కలిసి జ్యూరీ ఛైర్ పర్సన్ జయసుధ మీడియా సమావేశంలో అవార్డులు ప్రకటించారు. ఫస్ట్ బెస్ట్ ఫీచర్ ఫిల్మ్గా.. ప్రభాస్ 'కల్కి 2898 ఏడి', సెకండ్ బెస్ట్ ఫీచర్ ఫిల్మ్గా 'పొట్టేల్', థర్డ్ బెస్ట్ ఫీచర్ ఫిల్మ్గా'లక్కీ భాస్కర్' మూవీస్ ను అవార్డులు వరించాయి. జాతీయ సమైక్యత, మత సామరస్యం, సామాజిక అభ్యున్నతిపై బెస్ట్ ఫీచర్ ఫిల్మ్ - కమిటీ కుర్రోళు, ఉత్తమ ప్రజాదరణ చిత్రం - ఐ అండ్ మై ఫ్రెండ్స్, హిస్టరీ విభాగంలో ఫీచర్ హెరిటేజ్ మూవీ - రజాకార్, ఉత్తమ బాలల చిత్రం - 35 ఇది చిన్న కథ కాదు, ఉత్తమ పరిచయ దర్శకుడు - యధువంశీ (కమిటీ కుర్రవాళ్లు)లకు అవార్డులు దక్కాయి. అలాగే.. బెస్ట్ యాక్టర్గా అల్లు అర్జున్ (పుష్ప 2), బెస్ట్ యాక్ట్రెస్గా నివేదా థామస్ (35 ఇది చిన్న కథ కాదు), బెస్ట్ డైరెక్టర్గా నాగ్ అశ్విన్ (కల్కి), బెస్ట్ సపోర్టింగ్ యాక్టర్గా SJ సూర్య (సరిపోదా శనివారం), బెస్ట్ సపోర్టింగ్ యాక్ట్రెస్గా శరణ్య ప్రదీప్ (అంబాజీపేట మ్యారేజ్ బ్యాండ్)లను పురస్కారాలు వరించాయి.

## గ్రామ పాలనాధికారుల భర్తీ ప్రక్రియ వేగవంతం

మొదటి పేజీ తరువాయి

వీఆర్వో, వీఆర్ఏల నుంచి ఆసక్తి కలిగిన వారి చేత కాన్సెంట్స్ తీసుకున్నారు. ఆ తర్వాత వారికి లిఖితపూర్వక పరీక్షను నిర్వహించారు. ఈ నెల 25న అన్ని జిల్లా కేంద్రాల్లో పరీక్ష పెట్టారు. కేవలం ఐదు రోజుల్లోనే వారి సమాధాన పత్రాలను వ్యాల్యూయేషన్ చేశారు. శుక్రవారం ఫలితాలను ప్రకటించడం గమనార్హం. ఈ నెల 25న జీపీవో పోస్టుల కోసం పరీక్ష రాసిన 3550 మంది పూర్వపు వీఆర్వో, వీఆర్ఏల ఫలితాలు వెల్లడించారు. https://ccla.telangana.gov.in/Welcome.do వెబ్ సైట్‌లో ర్యాంకులను చూడొచ్చు. రెండు, మూడు రోజుల్లోనే నియామకపు పత్రాలను అందించే అవకాశం ఉంది. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం నాటికి జీపీవోలు రావచ్చునని అంచనా. ఐతే రాష్ట్ర వ్యాప్తంగా 10,954 పోస్టులు ఉండగా కేవలం 3550 మంది మాత్రమే పరీక్ష రాశారు. మిగతా పోస్టులను ఏ విధంగా భర్తీ చేయనున్నారో వేచి చూడాలి.

**టాప్ ర్యాంకర్లు వీరే**

| ర్యాంక్ | పేరు |
|---|---|
| 1. | అద్ద మధు |
| 2. | షేర్ లతీఫ్ సాహేబ్ |
| 3. | బి.ప్రవీణ్ కుమార్ |
| 4. | విజయ సోమిరెడ్డి |
| 5. | ఈదన్న రవీందర్ |
| 6. | దిడ్డి మౌనిక |
| 7. | మణిమాల గ్యాదరీ |
| 8. | సూదరి పాల్ ప్రశాంత్ కుమార్ |
| 9. | మెఘావత్ జగన్ |
| 10. | పందెన భాస్కర్ |
| 11. | నల్లోల సంజీవులు |
| 12. | పొన్నం రాజు |
| 13. | కలకుంట్ల దిలీప్ |
| 14. | ఏ తేజస్వి కశ్యప్ |
| 15. | దైదా ప్రశాంత్ రెడ్డి |
| 16. | శ్రీకాంత్ రెడ్డి ఈ |
| 17. | నళిని పి |
| 18. | ఈ శ్రీనివాస్ |
| 19. | రామిడి మాదవరెడ్డి |
| 20. | తూమాటి శైలజ |

## ఇందిరమ్మ ఇళ్లకు ఎంపికైన 2.10 లక్షల లబ్ధిదారులు



హైదరాబాద్, మే 30 (తీన్మార్ న్యూస్): ఇందిరమ్మ ఇళ్లకు రాష్ట్రంలో ఇప్పటి వరకూ 2.10 లక్షల లబ్ధిదారులు ఎంపికైనట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. జూన్ 10 లోగా అర్హులైన మిగతా లబ్ధిదారుల లిస్టు కూడా రెడీ అవుతుందని ఆయన స్పష్టం చేశారు. పైలట్ ప్రాజెక్టులో భాగంగా 42 వేల ఇళ్లను మంజూరు చేయగా 24 వేల ఇళ్లు ప్రారంభమయ్యాయని చెప్పారు. సుమారుగా 100 ఇళు గృహప్రవేశానికి సిద్ధమయ్యాయని, మిగతా ఇళ్లను కూడా అతిత్వరలోనే సిద్ధం చేస్తామన్నారు. ప్రతిపక్షాల ఎమ్మెల్యేలకు 40 శాతం పేర్లను ఎంపిక చేసే అవకాశం ఇవ్వనున్నామన్న మంత్రి పొంగులేటి మిగిలిన 60 శాతం ఎంపిక బాధ్యతలను ఇందిరమ్మ కమిటీలకు అప్పజెప్పినట్లు చెప్పారు. మరోవైపు హుస్నాబాద్ లో మంత్రి పొన్నం ప్రభాకర్ ఇందిరమ్మ నమూనా మోడల్ హౌస్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా 144 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల పట్టాలను అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గౌరవెల్లి ప్రాజెక్ట్ గురించి ఎవరెవరో మాట్లాడుతున్నారని, కాలువల్ని పూర్తి చేసేందుకు తానెంతో కష్టపడుతున్నట్లు చెప్పారు. వీలైనంత త్వరగా గౌరవెల్లి కాలువల్ని పూర్తి చేసి నీళు తీసుకొచ్చే బాధ్యత తనదన్నారు.

## బక్రీద్ నేపథ్యంలో డీజీపీ జితేందర్ రెడ్డి కీలక ఆదేశాలు

హైదరాబాద్, మే 30 (తీన్మార్ న్యూస్): బక్రీద్ పండగ నేపథ్యంలో తెలంగాణ డీజీపీ జితేందర్ రెడ్డి కీలక ఆదేశాలు జారీ చేశారు. జూన్ 7న ముస్లిం సోదరులు జరుపుకోనున్న బక్రీద్ పండగ నేపథ్యంలో శుక్రవారం ఉన్నతాధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సీవీ ఆనంద్, ఏడీజీ కమిషనర్ మహేష్ ఎం. భగవత్, ఐజీపీ మల్టీజోన్-1 ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, రాచకొండ కమిషనర్ జి. సుధీర్ బాబు, సైబరాబాద్ కమిషనర్ అవినాష్ మొహంతీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జితేందర్ రెడ్డి పలు కీలక సూచనలు జారీ చేశారు. రాష్ట్రంలో గోరక్షకులు ఎవరూ చట్టాన్ని చేతుల్లోకి తీసుకోవద్దని హెచ్చరించారు. ఆవులను అక్రమంగా తరలిస్తున్నట్టు అనిపిస్తే పోలీసుల దృష్టికి తీసుకు రావాలని కోరారు. చట్టవిరుద్ధ చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని వార్నింగ్ ఇచ్చారు. హైదరాబాద్‌తో సహా రాష్ట్రవ్యాప్తంగా పోలీస్ చెక్‌పోస్టులు ఏర్పాటు చేసి వాహనాలను క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామని, ఎవరైనా ఆవుల అక్రమ రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రజలంతా ప్రశాంతంగా కలిసి మెలసి బక్రీద్ జరుపుకోవాలని జితేందర్ రెడ్డి పిలుపునిచ్చారు.

## ఇది డాడీ.. డాటర్, సిస్టర్.. బ్రదర్ సమస్య

తెలంగాణ బ్యూరో, మే 30 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టించిన ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ నేత కవిత ఎపిసోడ్ పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన కవిత ఇష్యూపై స్పందించారు. ఇది డాడీ.. డాటర్, సిస్టర్.. బ్రదర్ సమస్య అని దానిపై బీజేపీ నేతలెవరూ స్పందించొద్దని సూచించారు. వారి కుటుంబానికి సంబంధించిన సమస్యలో, వాళ్ల డ్రామాలో తాము భాగస్వామ్యంకామని స్పష్టం చేశారు. అలాగే తెలంగాణ ప్రజలకు కూడా ఇది సంబంధం లేని అంశమని కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. ఇక బీఆర్ఎస్ ను బీజేపీలో విలీనం చేసేందుకు ఎవరు ఎవరితో చర్చించారో బయటపెట్టాలని డిమాండ్ చేశారు. కొద్దిరోజుల క్రితం కవిత కేసీఆర్ కు రాసిన లేఖ బయటపడటం తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారిన విషయం తెలిసిందే. కేసీఆర్ దేవుడైనా ఆయన చుట్టూ దెయ్యాలున్నాయని కవిత రాయడంతో ఆ దెయ్యాలెవరన్న చర్చ మొదలైంది. ఆ తర్వాత కవిత మరో పార్టీ పెట్టనున్నారన్న ఊహాగానాలు వచ్చాయి. పార్టీ అధిష్ఠానం ఆదేశాలతో కొందరు నేతలు కవితతో చర్చలు జరిపాక ఆ వ్యవహారం కాస్త చల్లబడినట్లు సమాచారం.

## ఏషియన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌గా హైదరాబాద్ అమ్మాయి

తెలంగాణ బ్యూరో, మే 30 (తీన్మార్ న్యూస్): ఏషియన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ లో హైదరాబాద్ అమ్మాయి గోల్డ్ మెడల్ సాధించింది. దక్షిణ కొరియాలోని గుమీలో జరిగిన 26వ ఏషియన్ అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ 2025లో సికింద్రాబాద్‌కు చెందిన నందిని అగసర మహిళల హెప్టాథ్లాన్ ఈవెంట్‌లో సంచలన విజయం సాధించి గోల్డ్ మెడల్ గెలుచుకుంది. ఈ పోటీలో ఆమె చివరి ఈవెంట్ అయిన 800 మీటర్ల పరుగులో 2:15.54 సమయంతో 885 పాయింట్లు సాధించి, మొత్తం 5941 పాయింట్లతో ఛాంపియన్‌గా నిలిచింది. ఈ విజయంతో ఆమె భారతదేశం నుంచి హెప్టాథ్లాన్‌లో గోల్డ్ గెలిచిన మూడో మహిళగా (స్వప్నా బర్మన్ 2017, సోమా బిస్వాస్ 2005 తర్వాత) చరిత్ర సృష్టించింది. ఏడు ఈవెంట్‌లతో కూడిన హెప్టాథ్లాన్‌లో ఆమె జావెలిన్ త్రోలో (34.18 మీటర్లు) వెనుకబడినప్పటికీ, చివరి 800 మీటర్ల పరుగులో 2:15.54 సమయంతో 885 పాయింట్లు సాధించి మొత్తం 5941 పాయింట్లతో గోల్డ్ మెడల్ సాధించింది.

## ఈటెల బీజేపీలో ఉంటూ బీఆర్ఎస్ కోసం పని చేస్తున్నారు

మొదటి పేజీ తరువాయి

మహేష్ గౌడ్. ముందుగా బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన వ్యాఖ్యలకు ఆ పార్టీ అధినాయకత్వం సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. బీజేపీలో ఎవరికి ఎంత ప్యాకేజ్ అందిందో బహిర్గతం చేయాలన్నారు మహేష్ గౌడ్. ఎంపీ ఈటెల రాజేందర్ బీజేపీలో ఉంటూ బీఆర్ఎస్ కోసం పని చేస్తున్నారని ఆరోపించారు. కాళేశ్వరం కమిషన్ నోటీసుల తర్వాత హరీష్ రావు, ఈటెల సమావేశమయ్యారని, ఈ భేటీలో ఈ భేటీ లో కేసీఆర్ తో ఈటెల ఫోన్ లో మాట్లాడారంటూ మహేష్ గౌడ్ పేర్కొన్నారు.

**ట్రంప్‌కు భయపడే యుద్ధం ఆపేశారా?**

ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్తాన్ పై యుద్ధానికి దిగిన భారత్.. మధ్యలో యుద్ధాన్ని ఆపడానికి కారణమేంటని ప్రశ్నించారు మహేష్ గౌడ్. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ కు భయపడే యుద్ధాన్ని మధ్యలో ఆపేశారా? అంటూ నిలదీశారు.'యుద్ధంను మధ్య లో ఎందుకు ఆపారు.ట్రంప్ జోక్యం పై మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారు.పాకిస్థాన్- భారత్ యుద్ధంలో దేశం సాదించింది ఏంటి?, పోగుట్టుకుంది ఏంటో దేశ ప్రజలకు ఎందుకు చెప్పడం లేదు. యుద్ధం అంటే ఇంధిరా గాంధీ గుర్తుకు వస్తారు. కొన్ని వందల సర్జికల్ స్ట్రైక్స్ ఇంధిరా గాంధీ హాయాంలో జరిగాయి... కానీ ఎప్పుడూ రాజకీయం చేయలేదు' అని మహేష్ గౌడ్ స్పష్టం చేశారు.

## తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ఘనంగా ఏర్పాట్లు



హైదరాబాద్, మే 30 (తీన్మార్ న్యూస్): తెలంగాణ ఆవిర్భావ దినోత్సవాన్ని రాష్ట్రం నలుమూలలా ఘనంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్‌లో వివిధ వేడుకల్లో పాల్గొననున్నారు. అధే విధంగా, జిల్లాల్లో జరిగే వేడుకల కోసం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. మొత్తం 32 జిల్లాలకూ మంత్రులు, సలహాదారులు, వివిధ పదవుల్లో ఉన్న నాయకులను ప్రతినిధులుగా నియమించింది. వీరు ఆయా జిల్లాల్లో జరిగే అధికారిక కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. వేడుకల సందర్భంగా ప్రతి జిల్లాలో ముందుగా తెలంగాణ కోసం ప్రాణత్యాగాలు చేసిన అమరులకు నివాళులు అర్పించనున్నారు. అనంతరం జాతీయ జెండాను ఆవిష్కరించడం జరుగుతుంది. అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసేలా ప్రభుత్వం సూచనలు జారీ చేసింది. ఇక జిల్లాల వారీగా ఎవరు ఏ ప్రాంతాల్లో ప్రతినిధులుగా హాజరవుతారన్న వివరాలను ప్రభుత్వం అధికారికంగా ఉత్తర్వుల రూపంలో విడుదల చేసింది.

# రాజీవ్ యువ వికాస్ లబ్ధిదారులకు రుణాలు అందించాలి

## జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్



ములుగు జిల్లా, మే 30 (తీన్మార్ న్యూస్): పంటల సాగు ప్రారంభంకానున్న నేపథ్యంలో, రైతులకు పంట రుణాలు సమయానికి, రాజీవ్ యువ వికాస్ లబ్ధిదారుల సకాలంలో రుణాలు అందించాలని బ్యాంకర్లను ఆదేశించారు. జిల్లాలో పేద, మధ్య తరగతి కుటుంబాలు వ్యవసాయం, తదితర రంగాల ద్వారా ఆదాయం సమకూర్చుకుంటాయి. అలాంటి వారికి రుణాలు ఎంతగానో అవసరం బ్యాంకుల ద్వారా మంజూరు కాకుంటే అధిక వడ్డీకి బయట అప్పుచేసి పెట్టుబడి పెడితే కష్టార్జితం మొత్తం అప్పులకు కట్టే వడ్డీకే సరిపోతుందని, రాజీవ్ యు వ వికాసం పథకం అమలులో బ్యాంకుల సహకారం అత్యంత అవసరమని పేర్కొన్నారు. రాజీవ్ యువ వికాసం పథకానికి సంబంధించి బ్యాంకర్ల ద్వారా దరఖాస్తుల వెరిఫికేషన్ పూర్తయిన అనంతరం, ఎంపికైన లబ్ధిదారుల జాబితా బ్యాంకులకు వచ్చిన వెంటనే ఏలాంటి ఆలస్యం లేకుండా యూనిట్లు గ్రౌండింగ్ చేయా లని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలోని రెసిడెన్షియల్ పాఠశాలల విద్యార్థుల కోసం కాస్మెటిక్ చార్జీలు నేరుగా విద్యార్థుల ఖాతాల్లో జమ చేయ దానికి బ్యాంక్ శాఖలు విద్యార్థులకు బ్యాంక్ ఖాతాలు తెరవాలని, డెబిట్ కార్డులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు.

# 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలకు ఏర్పాట్లు చేపట్టాలి

## జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్



ములుగు జిల్లా, మే 30 (తీన్మార్ న్యూస్): 10వ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు ప్రశాంతమైన వాతావరణంలో నిర్వహిం చేందుకు సంబంధిత శాఖలు అన్ని ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ రెవెన్యూ మహేందర్ జి తెలిపారు. శుక్రవారం పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణపై వివిధ సంబంధిత శాఖల అధికారులతో జిల్లా అదనపు కలెక్టర్ తన ఛాంబర్ నుండి టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పరీక్షల నిర్వహణలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా, ప్రశాంతమైన వాతావరణలో నిర్వహించా లన్నారు. పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షలు జూన్ 3 నుండి జూన్ 13వ తేదీ వరకు ఉదయం 9-30 నుండి మధ్యాహ్నం 12-30 వరకు నిర్వహించనున్నట్లు అదనపు కలెక్టర్ తెలిపారు, జిల్లా కేంద్రంలోని బాలుర ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పరీక్ష కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందని, 74 మంది విద్యార్థులు సప్లమెంటరీ పరీక్షలకు హాజరు కానున్నట్లు ఆయన పేర్కొన్నారు. పరీక్ష కేంద్రాల్లోకి మొబైల్స్, వాచ్, ఎలక్ట్రానిక్ వస్తువులను అనుమతించకూడదని ఆయన తెలిపారు. పోలీస్ శాఖ పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ విధించి పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని, పరీక్ష కేంద్రాల సమీపంలో జిరాక్స్ కేంద్రాలను మూసి వేయించాలని, పరీక్ష కేంద్రం వద్ద అత్యవసర మందులతో పాటు ఏఎన్ఎం, సిబ్బంది నియమించాలని వైద్యాధికారికి సూచించారు. అదేవిధంగా ఫర్నిచర్, త్రాగునీరు, విద్యుత్ సౌకర్యం, టాయిలెట్లు, ఫ్యాన్లు ఉండే విధంగా ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు. పరీక్ష సమయాలను దృష్టిలో పెట్టుకొని బస్సులను నడిపిందాలని తెలిపారు. పరీక్షలను అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. మాస్ కాపీయింగ్ కు అవకాశం ఇవ్వకూడదని ఆయన తెలిపారు. ఈ సమావేశంలోడీఈఓ పాణి, డిఎంహెచ్ గోపాల్ రావు, ఆర్టీసీ డిపో మేనేజర్ జ్యోత్స్న, ప్రభుత్వ పరీక్షల సహాయ నియంత్రణాధికారి అప్పని జయదేవ్ మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు

# ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి


## కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి సోషల్ మీడియా వారియర్స్ పాత్ర ప్రత్యేకమైనది

## సోషల్ మీడియా కోఆర్డినేటర్లకు ఐడి కార్డ్,ఇన్సూరెన్స్ కాపీలను అందచేసిన ఎమ్మెల్యే రేవూరి



హనుమకొండ, మే 30 (తీన్మార్ న్యూస్): శుక్రవారం హనుమకొండ భవాని నగర్ లోని తన నివాసంలో పరకాల నియోజకవర్గం లోని అన్ని మండలాలు మరియు డివిజన్ల సోషల్ మీడియా కోఆర్డినేటర్ లకు ఐడి కార్డ్,ఇన్సూరెన్స్ కాపీ, డైరీ లను టిపిసిసి ఉపాధ్యక్షులు దొమ్మటి సాంబయ్యతో కలిసి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రావడానికి సోషల్ మీడియా వారియర్స్ పాత్ర ప్రత్యేకమైనదని అన్నారు. అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లి ప్రచారం చేయాల న్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వ విధానాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తునే ప్రతిపక్ష ఆరోపణలను తిప్పికొట్టడంలో వేగంగా సమయోచితంగా స్పందించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ, ప్రభుత్వా నికి వారధిగా పనిచేయాలని, ప్రత్యర్థి పార్టీల విమర్శలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతునే మన పార్టీ విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని కోరారు. మీరంతా కలిసికట్టుగా పని చేస్తున్నందునే కాంగ్రె స్ పార్టీ ప్రచార కార్యక్రమాలు, ప్రభుత్వ కార్యక్రమాలు ప్రజల్లోకి వెళుతున్నాయన్నారు. కష్టపడి పనిచేస్తు న్న కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ పార్లమెంట్ సోష ల్ మీడియా కోఆర్డినేటర్ నేహాల్, పరకాల నియోజకవర్గ కోఆర్డినేటర్ జీవన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కాళేశ్వరంలో చోరీకి గురైన అవుట్డోర్ ఏసీలు



మహాదేవపూర్, మే 30 (తీన్మార్ న్యూస్): మహాదేవపూర్ మండలంలోని కాలేశ్వరంలో సరస్వతి పుష్కరాలు సందర్భంగా సరస్వతి ఘాట్ సిటీలో ఏర్పాటు చేసిన 8 అవుట్డోర్ ఏసీలు చోరీకి గురయ్యాయి ఈ మేరకు అధికారులు కాలేశ్వరం పిఎస్ లో ఫిర్యాదు చేశారు గుర్తుతెలియని వ్యక్తులు చివరికి పాల్పడ్డారని ఎనిమిది అవుట్డోర్ ఏసీలు విలువ ఒక్కొక్కటి 20000 రూపాయిలు చొప్పున మొత్తం రూపాయలు 16,0000 ఉంటుందన్నారు ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

# చివరి దశలో ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ

## రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

## జిల్లా యంత్రాంగం కొనుగోళ్ల, రవాణా నిర్వహణపై నిమగ్నమై ఉంది

## అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి,



మహబూబాబాద్ జిల్లా, మే 30 (తీన్మార్ న్యూస్): శుక్రవారం అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె.వీరబ్రహ్మాచారి తొర్రూరు మండలం అమ్మాపురం, మాటేడు, దంతాలపల్లి మండలం "కుమ్మరికుంట్ల," "నరసింహలపేట మండల" కేంద్రాలలో నడుస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన అమ్మాపురం ధాన్యం కొనుగోలు కేంద్రంలో ఉన్న ప్రస్తుత పరిస్థితులను క్షేత్రస్థాయిలో స్వయంగా పరిశీలించి కేంద్రాల నిర్వహకులు, రైతులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కేంద్రంలో కేవలం 200 మెట్రిక్ టన్నుల దాన్యం మాత్రమే కలదని, ఈ రోజుసాయంత్రంలోగా మిల్లులకు తరలించడం జరుగుతుందని తెలిపారు. మాటేడు ధాన్యం కొనుగోలు కేంద్రంలో ట్రాక్టర్స్ ద్వారా రోడ్డుపైకి దానియాన్ని తరలించి లారీలలో లోడ్ చేయడం జరుగుతుందని, సాయంత్రంలోగా పూర్తిస్థాయిలో ఈ కేంద్రంలో దానియాన్ని తరలించడం జరుగుతుందన్నారు. కుమ్మరి కుంట్లలో పూర్తిస్థాయిలో ధాన్యాన్ని లారీలకు షిఫ్ట్ చేయడం జరుగుతుందని అన్నారు. నరసింహపేట మండల కేంద్రంలో 200 మెట్రిక్ టన్నుల ధాన్యం ఉందని, రవాణాలో కొంత జాప్యం ఉన్నందున సంబంధిత కాంట్రాక్టర్లతో, రైస్ మిల్లర్లు, హమాలీలనుతో సంబంధిత రైతులు ఆకుతోట రఘుపతి, బొమ్మ శెట్టి వెంకన్న, భూక్య సూక్య, తోట సురేష్, జాటోతు శ్రీను, తండబోయిన వెంకన్నలతో మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులు వివరిస్తూ వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా లారీలను సమకూర్చారు. ఈ రోజు సాయంత్రం, రేపు ఉదయం లోగా ఈ కేంద్రంలో ధాన్యాన్ని మిల్లులకు తరలించడం జరుగుతుందని ఆయన వారితో చెప్పారు. ధాన్యం సేకరణ రవాణాపై అధికారులు తీసుకుంటున్న చర్యలను స్వయంగా చూసి రైతులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ రోజు సాయంత్రం, రేపు ఉదయం వర్షాలు పడే సూచన ఉన్నందున అందుకు తగిన విధంగా కేంద్రాల నిర్వహకులు రైతులు సిద్ధంగా ఉండాలని ఆయన సూచించారు. పూర్తిస్థాయిలో జిల్లా కలెక్టర్, ప్రత్యేక అధికారులు, యంత్రాంగం ధాన్యం కొనుగోళ్లపై నిమగ్నమై ఉందని రైతులు ఎలాంటి భయాందోళనలకు చెందాల్సిన అవసరం లేదని అన్నారు.

ఇంకా ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా కేంద్రంలోని కంట్రోల్ రూమ్ లో సంప్రదించాలని ఆయన కోరారు. ధాన్యం కేంద్రాలలో టార్పాలిన్స్, గన్ని సంచులు, ప్యాడీ క్లీనర్స్, అందుబాటులో ఉంచుకోవాలని అన్నారు. ఏలాంటి నిర్లక్ష్యం వహించిన సంబంధిత వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఆయన వెంట జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి ప్రేమ్ కుమార్, డిఎం సివిల్ సప్లై కృష్ణవేణి, సంబంధిత తాసిల్దారులు, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# కాటారంలో ఘనంగా మంత్రి దుద్దిళ్ళ జన్మదిన వేడుకలు

## మంత్రికి శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ నాయకులు



కాటారం, మే 30 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు కాటారం మండల కేంద్రం లో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ రోజు మన ప్రియతమ నాయకులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు పుట్టిన రోజు పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో 56 కేజల భారీ కేక్ కట్ చేసి పండ్లు పంపినీ చేసి మంత్రికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమల శాఖ మంత్రి వర్యులు మంథని నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత దుద్దిళ్ళ శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించి మిఠాయిలు పళ్ళు పంపిన చేయడం జరిగిందని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు మన ప్రాంతం కోసం నిరంతరం కృషి చేస్తూ అలాగే రాష్ట్ర అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తూ పారిశ్రామిక మంత్రి గా రాష్ట్రానికి లక్ష కోట్ల పైచిలకు పెట్టుబడులు తీసుకొచ్చారని తెలిపారు. మంత్రి శ్రీధర్ బాబు తండ్రి స్వర్గీయ శ్రీపాద రావు అకాల మరణం తర్వాత రాజకీయాలలోకి వచ్చిన శ్రీధర్ బాబు గారు నాటి నుండి నేటి వరకు మంథని నియోజకవర్గాన్ని కంటికి రెప్పలా కాపాడుతూ 10 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీ నిరంకుశ పాలనలో ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేసి రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను అమలు పరుస్తూ అటు రాష్ట్రాన్ని అప్పుల కుప్ప నుండి బయటపడేయడానికి ముఖ్యమంత్రితో కలిసి అహర్నిశలు కృషి చేస్తున్నారు అలాంటి నాయకుని మీద స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు వారికి రాజకీయ సన్యాసం తప్పదని మంత్రి శ్రీధర్ బాబు మీద వారి కుటుంబ సభ్యుల మీద అమర్యాదగా అనుచిత వాక్యాలు చేస్తూ రాజకీయ మనుగడ పొందాలని చూస్తున్నారని అలాంటి వాక్యాలు రాజకీయ విలువలకు వ్యతిరేకమని అలాంటి వ్యాఖ్యలు మరోసారి పునరావృతం కాకుండా చూసుకోవలసిందిగా హెచ్చరించారు. మంథని నియోజకవర్గంలో అభినవ లక్ష్మనునిగా శ్రీను బాబు అన్నకి చేదోడు వాదోడుగా ఉంటూ ప్రజలకి ఏ సమస్య వచ్చిన నేనున్నా అంటూ క్షణాలలో సమస్య పరిష్కరిస్తున్నారని తెలిపారు. మరోసారి మంత్రి శ్రీధర్ బాబుకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో నిలవాలని కోరుకుంటున్నట్టు, కుటుంబ సభ్యులతో సుఖ సంతోషాలతో జీవించాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు మహిళా కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఘనంగా దుద్దిల్ల శ్రీధర్ బాబు జన్మదిన వేడుకలు



మహా ముత్తారం, మే 30 (తీన్మార్ న్యూస్): మహాముత్తారం మండల అధ్యక్షుడు పక్కల సదవలి ఆధ్వర్యంలో రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు 56 వ జన్మ దినోత్సవ వేడుకలు మహా ముత్తారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. అనంతరం స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్లో, అనారోగ్యంతో చికిత్స పొందుతున్న రోగులకు,పడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మహిళా మండల అధ్యక్షురాలు, ధరం సోత్ సుజాత, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జాటోత్ వంశీరాజ్, కాళేశ్వరం ముక్తేశ్వర దేవస్థానం డైరెక్టర్, ముక్కెర రాజమల్లుగౌడ్, మహ ముత్తారం గ్రామ శాఖ అధ్యక్షులు, లింగమల్ల రాజయ్య, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గడ్డం రాజబాబు, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రంగు,రవీందర్, మండల పార్టీ సెక్రెటరీ మోత్కూరి రవి, ప్రధాన కార్యదర్శి అట్టెం రమేష్, మహా ముత్తారం మాజీ ఉపసర్పంచ్, మధుకర్ సీనియర్ కాంగ్రెస్ నాయకులు తాటి లచ్చయ్య గౌడ్, ఓలపు శంకరయ్య, తాటి పోశయ్య, చిదం బాపు, నూకల రవి, భాస్కర్ నాయక్, గ్రామ శాఖ అధ్యక్షులు, రామగిరి రాజయ్య,పుట్టపాక వీరాస్వామి, మాజీ వార్డ్ మెంబర్ తిరుపతి,, యువజన,కాంగ్రెస్ నాయకులు, రజాకర్ మారపాక రాజేంద్రప్రసాద్, కొండ గొర్ల అశోక్, మంతెన వెంకటేష్, వావిళ్ళ రవీందర్, గుండాల మహేందర్, తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ జన్మదినం సందర్భంగా మహా మృత్యుంజయ హెూమం





మహాదేవపూర్, మే 30 (తీన్మార్ న్యూస్): మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు లేతకరి రమ్య రాజబాబు, మండల ప్రధాన కార్యదర్శి మాదుగుల పవన్ శర్మ ఆధ్వర్యంలో ఐటీ మంత్రివర్యులు దుద్దిళ్ళ శ్రీధర్ బాబు నిండు నూరేళ్ళు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలనీ జన్మదినం సందర్భంగా కాళేశ్వర ముక్తేశ్వర స్వామి సన్నిధిలో మహా మృత్యుంజయ హెూమం పండితులు ఘనంగా నిర్వహించడం జరిగింది. హెూమం పూర్తి స్థాయిలో ఐన తర్వాత కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానంలో శ్రీధర్ బాబు పేరు పై, వారి కుటుంబ సభ్యుల పేర్లపై అభిషేకం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ గుడాల అరుణ శ్రీనివాస్,మండల కాంగ్రెస్ నాయకులు కొండగొర్ల సంతోష్, సీనియర్ నాయకులు షేకిల్, అమృతం సారయ్య, లేతకరి రవి, ఇనుముల సదువలి, శివరామకృష్ణ యూత్ నాయకులు తునూరి సంతోష్, పనేం శ్రీను పాల్గొన్నారు

# రైతులకు నకిలీ విత్తనాలు అమ్ముతే పీడీ యాక్ట్

## విత్తన అమ్మకందారులకు డిఎస్పి హెచ్చరిక



కాటారం, మే 30 (తీన్మార్ న్యూస్): భూపాలపల్లి జయశంకర్ మండలంలోని ఫెర్టిలైజర్ షాపులకు వచ్చే రైతులకు నకిలీ విత్తనాలు అమ్మితే వ్యాపారులపై పిడిఫ్ నమోదు చేస్తామని కాటారం డిఎస్పి రామ్మోహన్ రెడ్డి తెలిపారు. కాటారం మండలం గారేపల్లిలోని ఎరుల దుకాణంలో వ్యవసాయ అధికారి పూర్ణిమతో కలిసి శుక్రవారం తనిఖీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రామ్మోహన్ రెడ్డితో ఎస్ఐ అభినవ్ పాల్గొన్నారు.

# సెల్ ఫోన్ చార్జింగ్ పెడుతుండగా వ్యక్తి మృతి



కాటారం, మే 30 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం మండలంలో సెల్ఫోన్ చార్జింగ్ పెడితే వ్యక్తి మృతి చెందిన ఘటన బొమ్మన వాడను చోటుచేసుకుంది ఎస్ఐ గీతా రాథోడ్ విరాల ప్రకారం బాపురెడ్డి 52 అనే వ్యక్తి ఈనెల 28వ సెల్ఫోన్ ఛార్జింగ్ పెడుతుండగా ప్రమాదవ మధ్య వేలు టచ్ అయింది దీంతో విద్యుత్ గురై కింద పడ్డాడు గమనించిన కుటుంబీకులు భూపాలపల్లి తరలిస్తుండగా మృతి చెందాడు.

# గిరిజన యువతికి ప్రాణదానం చేసిన ఏరియా ఆసుపత్రి సిబ్బంది

## వైద్య సిబ్బందిని అభినందించిన ఎమ్మెల్యే, కలెక్టర్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మే 30 (తీన్మార్ న్యూస్): రెండు నెలల పాటు భద్రాచలం ఇంటెన్సివ్ కేర్ యూనిట్లో చికిత్స అందించి పురుగుల మందును సేవించిన ఒక మహిళకు భద్రాచలం ఆసుపత్రి సిబ్బంది ప్రాణం పోశారు. వివరాల్లోకెళ్తే, చర్ల మండలం లక్ష్మీ కాలనీకి చెందిన 22 ఏళ్ల మడకం శిరీష అనే మహిళ మోనోక్రోటోఫోస్ అనే పురుగుల మందును రెండు నెలల క్రితం ఏప్రిల్ ఒకటవ తేదీన త్రాగి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్ చర్లకు వెళ్లారు. అక్కడ ప్రాథమిక చికిత్స చేసి, కడుపులో ఉన్న పురుగుల మందును కొంత బయటకు తీశారు. ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం భద్రాచలం ఆసుపత్రికి తరలించారు. విషపూరితమైన మోనోక్రోటోఫోస్ పురుగుల మందు అప్పటికే ఊపిరితిత్తులపై కొంత ప్రభావం చూపించగా కోన ఊపిరి తో ఉన్న ఆమెను ఊపిరి తిత్తుల వైద్యులు డాక్టర్ జగదీష్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది రెండు నెలల పాటు వెంటలేటర్ పై చికిత్స అందించి ఆ మహిళ ప్రాణాన్ని నిలబెట్టారు. ఆమెను డిస్చార్జ్ చేసే క్రమంలో భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు ఆసుపత్రిని సందర్శించి ఆమెకు చికిత్స చేసిన డాక్టర్ జగదీష్ మరియు ఇతర వైద్య సిబ్బందిని అభినందించారు. ఆసుపత్రిలో అందుతున్న సేవలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ భద్రాచలం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామకృష్ణ ను అభినందించారు. రెండు నెలలు కష్టపడి వెంటిలేటర్ పై ఉన్న మహిళకు ఊపిరి పోసినందుకు భద్రాచలం వైద్య సిబ్బందిని మరియు వెంటనే స్పందించి ప్రాథమిక చికిత్స చేసినందుకు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ చర్ల వైద్య సిబ్బందిని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్,ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి రాహుల్ మరియు జిల్లా ఆసుపత్రుల ప్రధాన పర్యవేక్షణ అధికారి డాక్టర్ రవిబాబు అభినందించారు. ఇదే స్ఫూర్తితో రోగుల పట్ల అంకిత భావంతో సేవలందించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఆనందభాష్పాలతో కృతజ్ఞతలు తెలిపిన కుటుంబ సభ్యులు

రెండు నెలలు రేయింబవళ్లు ఎంతో ఓపికతో చికిత్స చేసి తన బిడ్డను కంటికి రెప్పలా కాపాడిన భద్రాచలం వైద్య సిబ్బందికి శిరీష తండ్రి రమేష్ ధన్యవాదాలు తెలియజేశారు. నా కూతురికి పునర్జన్మ ప్రసాదించిన భద్రాచలం , చర్ల వైద్యులకు, వైద్య సిబ్బందికి ఏమిచ్చిన రుణం తీర్చుకోలేనూ అని ఆనందభాష్పాలతో తన సంతోషాన్ని వ్యక్తం చేశాడు.

## నూతన దంపతులను ఆశీర్వదించిన మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి



ఆత్మకూర్ మే 30 తీన్మార్ న్యూస్:- మక్తల్ నియోజకవర్గ పరిధిలోని ఉట్కూర్ మండల కేంద్రం సుబ్బనోల్లా మాణిక్యం కుమారుడు వివాహ వేడుకలు శుక్రవారం రోజు తెలంగాణ రాష్ట్ర మక్తల్ నియోజకవర్గ తొలి శాసనసభ్యులు చిట్టెం రామ్మోహన్ రెడ్డి పాల్గొని నూతన వధూవలను ఆశీర్వదించారు. వీరి వెంట మక్తల్ నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## దొంగతనం చేసిన వ్యక్తికి 3 సంవత్సరాల జైలు శిక్ష

### 200/- రూపాయల జరిమానా

### వనపర్తి జిల్లా డిఎస్పీ:-వెంకటేశ్వరరావు


ఆత్మకూర్ మే 30 తీన్మార్ న్యూస్:- దొంగతనం కేసు ఋజువైనందున నేరస్తునికి 3 సంవత్సరల జైలు శిక్ష 200/- రూపాయలను విధించిన వనపర్తి జిల్లా ఆత్మకూర్ కోర్ట్ మొదటి అదనపు న్యాయమూర్తి బి .శ్రీలత శుక్రవారం రోజు తీర్పు ఇవ్వడం జరిగిందని వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు తెలిపారు.

**కేసు యొక్క వివరాలు:**

ఆత్మకూరు పోలీస్టేషన్ పరిధిలో పిర్యాధి పరమాల మణి వర్ధన్ రెడ్డి తండ్రి వెంకట్ రెడ్డి వయసు 59 సంవత్సరాలు వృత్తి.వ్యవసాయము %=/శీ% ఆత్మకూరు టౌన్, తేది 23-02-2025 నాడు ఫిర్యాది తన ఇంటి నుండి యాంకర్ రిపేర్ చేయించడానికి వెళ్ళగా ఇంట్లో ఉన్న తన తమ అత్త పక్కింటి వెళ్ళగా మధ్యాహ్నం ఒకటిన్నర రెండు గంటల సమయంలో నేరస్తుడు బొల్లి కురుమూర్తి తండ్రి జమ్మన్న నివాసము ఆత్మకూర్ టౌన్.

ఫిర్యాది ఇల్లు తాళం పగలగొట్టి ఇంట్లో పూజ గదిలో ఉన్న హుండీ నీ అందులో డబ్బులను 1500 రూపాయలు దొంగతనం జరిగినది అనే ఫిర్యాదుపై తేధి 23-05-2025 రోజు హెడ్ కానిస్టేబుల్ బాలేశ్వర్ రెడ్డి కేసు నమోదు చేయగా, ఎస్సై, వి.నరేందర్ నేరస్తుడిని అరెస్టు చేసి చార్జీట్ దాఖలు చేయగా ఎస్సై ఆదేశానుసారం కోర్టు డ్యూటీ అధికారి, రాజేందర్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్, అరుణోదయ కుమార్ కోర్టులో వాదనలు వినిపించగా నేరస్తునిపై నేరం నిరూపణ అయినందున శుక్రవారం రోజు మొదటి అదనపు న్యాయమూర్తి బి .శ్రీలత తీర్పు వెలువరించడం జరిగిందని వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరావు తెలిపారు. ఈ కేసులో నేరస్తునికి శిక్ష పడడంలో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను, కోర్టు డ్యూటీ ఆఫీసర్ ను డిఎస్పీ అభినందించి త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.

ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ సమాజంలో నేరం చేసిన వారు ఎవరూ కూడా శిక్ష నుండి తప్పించుకొలేరని, ప్రజలు ఎవరు కూడా చట్టాన్ని తమ చేతిలోకి తీసుకోవద్దని డిఎస్పీ తెలిపారు. పోలిసులు మరియు ప్రాసిక్యూషన్ వారు వ్యూహంతో న్యాయ విచారణ మరియు న్యాయ నిరూపణ జరిపి కచ్చితంగా శిక్షలు పడేలా చేస్తారని సూచించారు.



## భూభారతి, ఇందిరమ్మ ఇండ్ల మంజూరిపై సమీక్షా



వరంగల్ జిల్లా, మే 30 (తీన్మార్ న్యూస్): జిల్లా కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం భూభారతి, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, రేషన్ కార్డ్స్ మంజూరిపై సంబంధిత శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద సమీక్ష నిర్వహించడమైనది. ఈ సమీక్ష సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి పథకం లో జూన్ 3 నుండి 20 వరకు గ్రామ సభలు నిర్వహించి రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించి ప్రభుత్వ నిబంధనలు పాటిస్తూ అర్హులకు ప్రభుత్వ పథకాలు అందించుటలో నిరంతర కృషి, నిబంధతతో రైతులకు న్యాయం చేయాల్సిందిగా సూచించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పై మాట్లాడుతూ మొదటి విడతలో చేపట్టిన ఇండ్లను అన్ని గ్రౌండ్ అయ్యేలా చూడాలని మంజూరు అయిన మొదటి విడత ఇందిరమ్మ ఇల్లు నెల రోజుల్లో పూర్తి కావాల్సిందిగా సంబంధిత అధికారులను ఆదేశించనైనది. రెండో విడత ఎంపికలో అర్హులైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందించుటలో ప్రజా ప్రభుత్వం నియమ నిబంధనలను పాటిస్తూ ఎంపిక చేయాల్సిందిగా ఆదేశించారు. గ్రామాలలో ఎలాంటి ఆరోపణ లేకుండా పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరగాల్సిందిగా పలు సూచనలు చేశారు. జిల్లా ఇంచార్జ్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిచే ఆమోదం పొందిన ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను స్థానిక శాసనసభ్యులు ఆమోదంతో తక్షణమే పంపిణీ చేయాలని, ఇంకాను పెండింగ్ లో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను జూన్ 6 వరకు అందించుటకు సంబంధిత తాసిల్దారులు,ఎంపీడీవోలు బాధ్యతగా విధులు నిర్వర్తిస్తుంది నిబద్ధతగా పనిచేయాలని ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువ వికాసం లబ్ధిదారుల ఎంపిక అయిన వారికి జూన్ 2న రెండు మంజూరు పత్రాలు చేయడం జరుగుతుందని దానికి ప్రభుత్వ నిబంధనల మేరకు కార్యక్రమాన్ని అర్హులైన రబ్ధిదారులకు అందించుటకు ప్రణాళిక సిద్ధం చేయాలని ఈడి ఎస్సీ కార్పొరేషన్ అధికారి సురేష్ ని ఆదేశించారు. రేషన్ కార్డ్ మంజూరిలో భాగంగా ప్రజా పాలన కౌంటర్ల ద్వారా స్వీకరించిన దరఖాస్తులను పంచాయతీ కార్యదర్శుల ద్వారా, మీసేవ కేంద్రాల ద్వారా వచ్చిన దరఖాస్తులను సంబంధిత మండల తాసిల్దార్ల ద్వారా ఎంక్వయిరీ చేసి అర్హత మేరకు రేషన్ కార్డులు మంజూరి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జడ్పీ సీఈవో రామ్ రెడ్డి, హౌసింగ్ పీడీ గణపతి, డిఆర్ఓ విజయలక్ష్మి వరంగల్ ఆర్డీవో సత్యపాల్ రెడ్డి, నర్సంపేట ఆర్డీవో ఉమారాణి మరియు సంబంధిత శాఖల అధికారులు తాసిల్దార్లు ఎంపీడీవోలు ఎంపి వోలు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతిని అవగాహనతో నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్



జనగామ జిల్లా, మే 30 (తీన్మార్ న్యూస్): భూ భారతిని అవగాహనతో నిర్వహించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో భూభారతి పోర్టల్ పై అదనపు కలెక్టర్ రెవెన్యూ రోహిత్ సింగ్ తో కలిసి కలెక్టర్ తాసిల్దార్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా భూభారతి పోర్టల్ లో సూచించిన విధంగా ఒక్కొక్క అంశాన్ని వివరంగా వివరిస్తూ వాటిపై తాసిల్దార్లకు అవగాహన పరిచారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించాలని సజావుగా పూర్తి చేస్తూ వేగవంతంగా చేపట్టాలన్నారు. రెవెన్యూ సదస్సులపై పంచాయతీ సెక్రటరీలకు షెడ్యూల్ పంపడం జరిగిందని ఒకరోజు ముందుగానే సంబంధిత గ్రామంలో టామ్ టామ్ చేయించేలాగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ముందుగా స్వీకరించిన దరఖాస్తులను సబ్జెక్టులవారిగా విభజించుకోవాలని తద్వారా వేగవంతంగా చేపట్టేందుకు అవకాశం ఉంటుందన్నారు. నిర్దేశించుకున్న లక్షాలను నిర్ణీత సమయంలో గానే పూర్తి చేయాలన్నారు. సంబంధిత గ్రామాలకు వెళ్లి అధికారులకు ఆయా గ్రామాల భూ రికార్డులు తప్పనిసరిగా వెంట తీసుకువెళ్లాలని తెలియజేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో జనగామ ఆర్డిఓ గోపి రామ్ డిప్యూటీ కలెక్టర్ హనుమంత నాయక్ తాసిల్దార్లు డిప్యూటీ తాసిల్దారులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు ఏర్పాట్లు చేయాలి

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి జిల్లా, మే 30 (తీన్మార్ న్యూస్): రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర అవతరణ దినోత్సవ వేడుకలు నిర్వహణకు చేయాల్సిన ఏర్పాట్లుకు సంబంధించి శుక్రవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో అన్ని శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సమాచార, డిఆర్డీఏ, సంక్షేమ, అటవీ, ఉద్యాన, వ్యవసాయ తదితర శాఖలు స్టాల్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

అమరవీరుల స్తూపం, డా బిఆర్ అంబేద్కర్, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహాలను పూలతో అందంగా ముస్తాబు చేయాలని సూచించారు. వేడుకలకు సంబంధించి ప్రోటోకాల్ పాటిస్తూ అతిధులు కూర్చోడానికి షామియానాలు, కుర్చీలు, సురక్షిత మంచినీరు ఏర్పాటు చేయాలని సూచించారు. ఉద్యాన, ఆర్ అండ్ బి శాఖల అధికారులు స్టేజ్ ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లా ప్రగతి సందేశాన్ని తయారు చేయాలని డిపిఆర్వోను ఆదేశించారు. అవతరణ దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థులతో పాటు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల చే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని డిపిఆర్వో ను, డీఈఓను కలెక్టర్ ఆదేశించారు. వేడుకల సందర్భంగా అంబులెన్సులు, అత్యవసర వైద్య కేంద్రం, అగ్నిమాపక వాహనం అందుబాటులో ఉంచాలని అన్నారు. మైదానంలో పారిశుద్ధ్య. కార్యక్రమాలు నిర్వహించి పరిశుభ్రం చేయాలని మున్సిపల్ కమీషనర్ ను ఆదేశించారు. వేడుకలకు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఆర్డిఓ కార్యక్రమాలు ఆసాంతం పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అటవీశాఖ అధికారి నవీన్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, ఆర్డిఓ రవి, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కంప్యూటర్ నైపుణ్యత భవిష్యత్తుకు ఎంతగానో తోడ్పడుతుంది

### తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి





ఆత్మకూర్ మే 30 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని స్థానిక శిశు మందిర్ ప్రాంగణంలో స్వామి వివేకానంద సేవా సమితి మరియు వాగ్దేవి జూనియర్ కళాశాల సారథ్యంలో వేసవికాలంలో ఉచిత కంప్యూటర్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శుక్రవారం రోజు ఉచిత కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్పర్సన్ కొత్తకోట సీతా దయాకర్ రెడ్డి సర్టిఫికెట్లను బహుకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులకు చదువు క్రమశిక్షణతో పాటు కంప్యూటర్ నైపుణ్యత భవిష్యత్తుకు ఎంతగానో తోడ్పడుతుందని అటువంటి కంప్యూటర్ శిక్షణ ఉచితంగా ఇవ్వడం పట్ల స్వామి వివేకనంద సేవాసమితి మరియు వాగ్దేవి జూనియర్ కళాశాల యాజమాన్యాన్ని ఆమె అభినందించారు. విద్యార్థులు సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో మంచి బాటలు వేసుకోవాలని వారు కోరారు. విద్యార్థులు ఏకగ్రత రహస్యం దృఢ సంకల్పాలు స్ఫూర్తి వంటి వి మనిషి జీవితంలో ఉండాలని లక్ష్యాలను నిర్ణయించుకోవాలని విద్యార్థులకు వారు దేశాన్ని నిర్దేశం చేశారు. ఇట్టి కార్యక్రమంలో స్థానిక మండల విద్యాశాఖ అధికారి బాలరాజు స్వామి వివేకనంద సేవాసమితి ట్రస్ట్ సభ్యులు, వాగ్దేవి జూనియర్ కళాశాల యాజమాన్య బృందం, విద్యార్థిని విద్యార్థులు, పట్టణ ప్రజలు పెద్దలుతదితరులు పాల్గొన్నారు.

## గ్రామదేవతల గుడి నిర్మాణానికి లక్ష రూపాయలు అందజేసిన రవికుమార్ యాదవ్



ఆత్మకూర్ మే 30 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లా ఆత్మకూరు పట్టణ కేంద్రంలో నూతనంగా నిర్మించబోయే గ్రామ దేవతల ఆలయాల నిర్మాణానికి ఆత్మకూరు మండలం బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎం రవి కుమార్ యాదవ్ లక్ష రూపాయల విరాలాని ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. వచ్చేనెల జూన్ మూడవ తేదీ నుంచి 5వ తేదీ వరకు జరగబోయే గ్రామ దేవతల విగ్రహావిష్కరణ మరియు బొడ్రాల కార్యక్రమం సందర్భంగా గ్రామ దేవతల ఆలయాల నిర్మాణానికి లక్ష రూపాయలను విరాళంగా అందజేసిన ఎం రవి కుమార్ యాదవ్ కి కమిటీ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి ఆలయ కమిటీ సభ్యులు యం వి రామన్ హై స్కూల్ అధినేత ఎం శ్రీధర్ గౌడ్, మణి వర్ధన్ రెడ్డి, అక్షర స్కూల్ అధినేత నాగేశ్వర్, యాదగిరి శెట్టి, బాలకృష్ణ, మాల రఘు, రాము, వడ్ల శ్రీను, అశోక్ పలువురు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సెల్ఫోన్ రికవరీ బాధితునికి అందజేత




ఆత్మకూర్ మే 30 తీన్మార్ న్యూస్:- వనపర్తి జిల్లా ఆత్మకూర్ మండలం గుంటిపల్లి గ్రామానికి చెందిన సౌటాబాయి బండాలన్న గత నెల 8వ తేదీన తన కొడుకు రామ్ చరణ్ ని ఊరిలో నుంచి తన బావి దగ్గరకు వడ్డీ పై సెల్ ఫోన్ పెట్టి ఈత కొడుతుండగా ఎవరు గుర్తు తెలియని దొంగలు తన యొక్క మొబైల్ ఫోన్ ఎత్తకపోవడం జరిగింది. వెంటనే ఆత్మకూర్ పోలీస్ స్టేషన్లో దరఖాస్తు ఇవ్వగా ఆత్మకూరు పోలీసులు సీఈఐ ఆర్ అప్లికేషన్ ద్వారా బాధితుని ఫోన్ ని హైదరాబాదులో ట్రాక్ చేసి శుక్రవారం రోజు బాధితునికి ఆత్మకూర్ సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్ ఫోన్ అప్పగించడం జరిగింది. ఈ సందర్భంగా ఆత్మకూరు సబ్ ఇన్స్పెక్టర్ నరేందర్ మాట్లాడుతూ ప్రజలు ఎవరైనా తమ యొక్క మొబైల్ ఫోన్ ని పోగొట్టుకున్న లేదా ఎవరైనా దొంగలించిన వెంటనే సి ఈ ఐ ఆర్ పోర్టల్ లో తమ యొక్క ఫోన్ వివరాలను నమోదు చేయవలసిందిగా వారు కోరారు.

# కాశ్మీర్ సమస్యను రగిల్చిందే కాంగ్రెస్

**75 ఏళ్లయినా రావణకాష్టంలా రగులుతోంది**

**ఆనాడే ఇందిర పివోకేను ఎందుకు స్వాధీనం చేసుకోలే**

**రేవంత్ వ్యాఖ్యలు దారుణమన్న ఎంపి ఈటెల రాజేందర్**



**హైదరాబద్,మే 30 :** స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలు అయిన ఇంకా కశ్మీర్ సమస్య అలాగే ఉంది అంటే దానికి కారణం కాంగ్రెస్ పార్టీ కాదా అని ఎంపి ఈటెల రాజేందర్ ప్రశ్నించారు. కశ్మీర్ కి స్వతంత్రపతిపత్తి ఇచ్చి వివాదానికి ఆజ్యం పోసింది కాంగ్రెస్ పార్టీ కాదా అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్రంగా స్పందించారు. ఆనాడు ఇందిర గాంధీ పాక్ ఆక్రమిత కశ్మీర్ ను స్వాధీనం చేసుకొని ఉంటే ఈనాడు భారత్ దేశానికి ఈ పరిస్థితి వచ్చి ఉండేదా అని నిలదీశారు. 370 ఆర్టికల్ ను రద్దుచేసి కశ్మీర్‌ని భారత దేశంలో అంతర్భాగం చేసిన ధీరుడు నరేంద్ర మోడీ అని.. మోడీ మీద విమర్శలు చేయడం సూర్యుని మీద ఉమ్మివేయడమనని తెలిపారు. ప్రపంచంలోనే నరేంద్ర మోడీ పెద్దన్న పాత్రను పోషిస్తున్నారని.. రష్యా ఉక్రెయిన్ యుద్ధం కూడా ఆగాలని కోరుకున్న వ్యక్తి మోడీ అని కొనియాడారు. సమస్య పరిష్కరించడం ముఖ్యమని.. దేశ భద్రత పట్ల కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ నాయకులు మాట్లాడడం దయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉందని దుయ్యబట్టారు. ప్రాసకోసం, రాజకీయంకోసం మీరు మాట్లాడుతున్న మాటలు సైనికుల ఆత్మస్థయిర్యాన్ని దెబ్బతీసేలా ఉన్నాయని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. జైహింద్ పేరుతో సైనికుల కోసమని ర్యాలీ పెట్టి రాహుల్ గాంధీని ప్రధాని చేద్దాం అంటారు.. ఏం మాట్లాడుతున్నారో సోయి ఉండే మాట్లాడుతున్నారా అని మండిపడ్డారు. ఢిల్లీలో వెళ్లి మోడీని పొగుడుతారు.. గల్లీలో వచ్చి తిడతారని విమర్శించారు.. కేంద్ర ప్రభుత్వ చేస్తున్న పనులపై మీ మంత్రులు కొనియాడతారు.. మీరేమో తిడతారు.. ఇదేనా మీ నైజం? అని తీవ్రంగా మండిపడ్డారు. మల్కాజ్గిరి ప్రజలు అప్పట్లో గుండెల్లో పెట్టుకొని గెలిపించారని అంటున్నారు. అందుకేనా వారికి గుండె కోతను మిగుల్చుతున్నారు? అని ఎద్దేవ చేశారు. అందుకేనా హైడ్రాను తీసుకువచ్చి మల్కాజ్గిరి నియోజకవర్గంలో ఉన్న ప్రజల ఉసురు పోసుకుంటున్నారని, గుండెల్లో పెట్టుకుని.. అభిమానించినందుకేనా ఆత్మహత్యలు చేసుకొనేలా చేస్తున్నారని నిలదీశారు. రక్తాన్ని చెమటగా మలచి గెలిపిస్తే వారి రక్తాన్నే కళ్ళు చూస్తున్నారన్నారు. ప్రజల కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నారని.. మీకు ఓట్లు వేసి గెలిపించినందుకా? ప్రజల కన్నీళ్లు చూసి సంతోషపడుతున్నారన్నారు.

# కరీంనగర్ నుంచే నాపై దాడి

**బిజెపి ఎమ్మెల్యే రాజాసింగ్ వ్యాఖ్యలు**

**కవిత వ్యాఖ్యలకు సమర్థన**



**హైదరాబాద్,మే 30 :** బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ మరోసారి హాట్ కామెంట్స్ చేశారు. సొంత పార్టీ నేతలను ఉద్దేశించిన మాట్లాడిన ఎమ్మెల్యే.. ఎమ్మెల్సీ కవిత ఎపిసోడ్‌లో తన అభిప్రాయం చెప్పినందుకు కరీంనగర్ నుంచి తన మీద యుద్ధం స్టార్ట్ అయిందని పరోక్షంగా బండి సంజయ్‌ను ఉద్దేశించి కామెంట్స్ చేశారు. గతంలో కిషన్ రెడ్డికి రాజాసింగ్‌కు మధ్య బండి సయోధ్య కుదిర్చిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా బండి సంజయ్‌ను టార్గెట్ చేస్తూ రాజాసింగ్ వ్యాఖ్యలు చేయడం కమల దళంలో మరోసారి చర్చకు దారి తీసింది.కవిత చేసిన వ్యాఖ్యలను బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ సమర్థించారు. బీజేపీలో బీఆర్ఎస్ పార్టీ విలీనమంటూ కవిత చెప్పిన మాటలు నిజమేనేమో అని అన్నారు. పెద్ద ప్యాకేజీ దొరకితే తమ వాళ్లు ఎప్పుడో బీఆర్ఎస్‌తో కలిసిపోయేవారని అన్నారు. ప్రతీ ఎన్నికల్లో బీజేపీ నేతలు కుమ్మక్కయ్యారని అందువల్ల పార్టీ చాలా నష్టపోయిందంటూ రాజాసింగ్ సంచలన కామెంట్స్ చేసిన విషయం తెలిసిందే.

# పాక్ ఎజెండాను మోస్తున్న కాంగ్రెస్

**సిఎం రేవంత్ వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనం**

**మండిపడ్డ బిజెఎల్‌పినేత మహేశ్వర్ రెడ్డి**



**హైదరాబాద్,మే 30 :** రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని మోడీ ఇమేజ్ ను డ్యామేజ్ చేసేందుకు కాంగ్రెస్ విదేశీ అజెండాను మోస్తుందని విమర్శించారు. సీఎం శిఖండి రాజకీయాలు చేస్తున్నారని.. ఆపరేషన్ సిందూర్ ఆగిపోలేదని తెలిపారు. ఉగ్రవాదాన్ని అంతమొందించేంత వరకు కొనసాగుతుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అజ్ఞానంతో అబద్ధాలను ప్రచారం చేస్తున్నారని.. దేశ భద్రత పై సీఎం చేసిన వ్యాఖ్యలు దేశద్రోహ చర్యతో సమానమని సంచలన వ్యాఖ్యలు చేశారు. మోడీకి దేశప్రజలంతా అండగా నిలబడి తిరంగా ర్యాలీలు చేస్తున్నారని.. కాంగ్రెస్ నేతలు జైహింద్ ర్యాలీల పేరుతో పాకిస్థాన్ పాట పాడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ దివాళాకోరు రాజకీయాలు చేస్తుందని.. దేశభద్రత, విదేశాంగ వ్యవహారాలను కాంగ్రెస్ రాజకీయం చేయడం సిగ్గుచేటని బీజేఎల్పీ నేత మహేశ్వర్ రెడ్డి తెలిపారు. పాకిస్థాన్ కాల్పుల విరమణ అంటూ కాళ్ల బేరానికి వచ్చిందని గుర్తు చేశారు. వాస్తవాలు తెలియకుండా కాంగ్రెస్ నేతలు తప్పుడు కూతలు కూస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నేతల తీరు చూస్తుంటే.. భారత జాతీయ కాంగ్రెస్‌ను.. కాస్తా పాకిస్థాన్ జాతీయ కాంగ్రెస్‌గా మార్చుకున్నట్లు– ఉన్నారని తీవ్రంగా విమర్శించారు. హస్తం పార్టీది ఎప్పుడూ పాకిస్థాన్ అనుకూల విధానమే అని.. తొలి ప్రధాని నెహ్రూ నుంచి కాంగ్రెస్ ది హిందూ వ్యతిరేక విధానమే అని ఆరోపించారు. పాకిస్థానుతో యుద్ధం చేసిన ఇందిరాగాంధీ పీఓకే– పాక్ ఆక్రమిత కశ్మీరును ఎందుకు స్వాధీనం చేసుకోలేదని ప్రశ్నించారు. పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదాన్ని అణచివేయడంలో కాంగ్రెస్ పూర్తిగా విఫలమైందన్నారు. కాంగ్రెస్ చేసిన చారిత్రక తప్పిదాలను ప్రధాని మోడీ సరిదిద్దుతున్నారన్నారు. కశ్మీరు విషయంలో అమెరికా జోక్యం చేసుకుందని కాంగ్రెస్ నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని... యుద్ధాన్ని ఆపమని పాకిస్థాన్ ప్రాథేయపడిందన్నారు. ఉగ్రవాదాన్నీ అంతమొందించేంత వరకు ఆపరేషన్ సింధూర్ కొనసాగుతుందని స్పష్టం చేశారు.

# కవిత పంచాయితీలో బీజేపీని ఎందుకు లాగుతారు

**బీఆర్ఎస్‌ను విలీనం చేసుకునే ఖర్మ మాకు పట్టలేదు**

**పదేళ్ల దోపిడీ చేసి... ఉద్యమకారులను అన్యాయం చేశారు**

**కాంగ్రెస్, టిడిపిలతో పొత్తు పెట్టుకున్నచరిత్ర వారిది**

**దమ్ముంటే కవిత మీడియా ముందు నిజాలు వెళ్లగక్కాలి**

**పాక్‌తో యుద్ధంపై రేవంత్ వ్యాఖ్యలు దుర్మార్గం**

**మీడియా సమావేశంలో బిజెపి ఎంపి రఘునందన్ రావు**



**హైదరాబాద్,మే 30 :** కవిత తన పంచాయితీ విషయాన్ని తండ్రి, అన్న కెటిఆర్÷–లతో తేల్చుకోవాలని, మధ్యలో బిజెపిని ఎందుకు లాగుతోందని ఆ పార్టీ ఎంపీ రఘునందన్‌రావు అన్నారు. బిఆర్ఎస్ వస్తామన్నా కలుపుకోవడానికి సిద్దంగా బిజెపి లేదని స్పష్టం చేశారు. ఈముందని మిమ్ములను చేర్చుకుంటామని అన్నారు. బిజెపి తెలంగాణలో అధికారంలోకి వస్తుందని, కార్యకర్తలు కూడా అందుకు సిద్దంగా ఉన్నారని అన్నారు. అలాగే భాజపా ఎదుగుదలను ఆపాలని కుట్రలు పన్నుతున్నారని ఆ పార్టీ ఎంపీ రఘునందన్‌రావు ఆరోపించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా భారాస ఎమ్మెల్సీ కవిత చేసిన వ్యాఖ్యలపైనా ఆయన స్పందించారు. చిట్‌చాట్‌లు ఎందుకు?.. ధైర్యముంటే ప్రెస్‌మీట్‌లు పెట్టండి. తప్పుడు వార్తలు రాయిస్తున్నారని చెప్పడం ఎందుకు? భారాసతో మా పార్టీ అధిష్ఠానం ఎప్పుడూ మాట్లాడలేదు. లేనిపోని పంచాయితీలు ఎందుకు?.. కుండబద్ధలు కొట్టినట్లు– చెప్పండి. చిట్‌చాట్‌ల పేరుతో మా పార్టీని వివాదంలోకి లాగొద్దని కవితకు విజ్ఞప్తి చేస్తున్నా. మీ సొంత పంచాయితీలు మీరే తేల్చుకోండి.. మమ్మల్ని లాగొద్దు. తెరాస గతంలో అనేక పార్టీలతో పొత్తు పెట్టుకుంది. 2004లో కాంగ్రెస్‌తో తెరాస పొత్తు పెట్టుకుంది. 2009లో మహా కూటమి పేరుతో పలు పార్టీలతో పొత్తు పెట్టుకుంది. 2014లో పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తామన్నది ఎవరు? భారాసతో భాజపా ఎప్పుడైనా పొత్తు పెట్టుకుందా? రాష్ట్రంలో భాజపా బలం పుంజుకుంటోంది.. కాంగ్రెస్ పార్టీ ప్రజల విశ్వాసాన్ని కోల్పోతోంది. పార్లమెంటు ఎన్నికల్లో భారాస ఒక్క సీటూ గెలవలేదు. ఆ పార్టీ చెల్లని రూపాయిగా మారిందని ప్రజలు భావిస్తున్నారు. భాజపా, భారాస ఒక్కటనే తప్పుడు ప్రచారం చేస్తున్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, కవిత చెల్లని రూపాయి అయ్యారు. పదేళ్ల పాలనలో అమరుడు శ్రీకాంత్‌చారి కుటుంబానికి ఏమీ దక్కలేదు. తెలంగాణ ఉద్యమంలో అసువులు బాసిన 1200 మంది అమరులను పట్టించుకోలేదు. కేసీఆర్ కుటుంబం పదేళ్లు దోచుకుంది. హరీశ్‌రావు భాజపా కోవర్టు అయితే మంత్రివర్గం నుంచి ఎందుకు సస్పెండ్ చేయలేదని అంటూ ప్రశ్నలు సంధించారు. భారాస బలహీనపడాలి అనుకునేవాళ్లే కవిత వెనక ఉన్నారు. ఆమె కొత్త పార్టీ పెడుతోందని నాకు సమాచారముంది. భారాసకు అభ్యర్థులు లేక ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేదు. కోవర్టు పని చేసే వాళ్లు భాజపాలో ఉండరని రఘునందన్‌రావు వ్యాఖ్యానించారు. పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్‌అంశంపై కాంగ్రెస్ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై రఘునందన్ రావు తీవ్రంగా స్పందించారు. యుద్ధం చేసే ధైర్యం, దమ్ము ఉంటేనే మాట్లాడాలని హితవు పలికారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు బాధ్యతారహితంగా ఉన్నాయని ఆయన విమర్శించారు. యుద్ధం అనేది మాటలతో మాట్లాడేది కాదు.. అది చేసేటోనికి తెలుస్తుంది. రేవంత్ రెడ్డిది నెత్తి కాదు, కత్తి కాదు.. అంటూ ఆయన వ్యాఖ్యానించారు. దేశం ఏం అనుకుంటుందో మోడీకి తెలుసు. మోడీ నాయకత్వం ఎలా ఉంటుందో భారత ప్రజలకు తెలుసునని వ్యాఖ్యానించారు. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్‌ను మోడీ నేతృత్వంలో భారత్‌కు కలిపే ధైర్యం బీజేపీకే ఉందని స్పష్టం చేశారు. ఇది రాజకీయ దురుద్దేశంతో మాట్లాడే విషయం కాదు.. మోడీ ప్రభుత్వం పీఓకేను భారత్‌లో కలపడం కచ్చితంగా చేస్తుంది. పాకిస్తాన్ త్వరలో రెండు ముక్కలు అవుతుంది. బలూచిస్తాన్ ఏర్పాటవుతుందని ఆయన అన్నారు. ఇక రాఫెల్‌పై అసత్య ఆరోపణలు చేయడం కాంగ్రెస్ నాయకుల అలవాటుగా మారింది. ఇప్పటివరకు ఒక్క రాఫెల్ కూడా కూలలేదు. అవాస్తవాలు చెబితే చట్టపరమైన చర్యలు తప్పవు. కేసులు పెట్టి బొక్కలేస్తాం అని రఘునందన్ హెచ్చరించారు. భారత్ సైన్యం వెనుక మేము ఉన్నామని, వారికి మద్దతుగా నిలబడతామని చెప్పేందుకే తిరంగ ర్యాలీలు నిర్వహించినట్లు– ఆయన అన్నారు. రేవంత్, రాహుల్ లకు నిజంగా ధైర్యం ఉంటే ఒక బెటాలియన్‌కు నాయకత్వం వహించి వెళ్లాలని చెప్పండి. అలా పంపించడానికి మేము సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. అందుకు సైన్యంలో లేటరల్ ఎంట్రీ ఉంది. కానీ, నాయకులు దానికి అర్హతను చూపించాలి. రాజకీయ లబ్ధికోసం మాట్లాడడం మంచిది కాదని రఘునందన్ రావు అన్నారు.

# ఉగ్రవాదులు మరణిస్తే సంతాపమా?

**కొలంబియా తీరుపై శశిథరూర్ అసహనం**

**పాక్ ప్రాయోజిత ఉగ్రవాదాన్ని ఎండగట్టిన థరూర్ బృందం**



**న్యూఢిల్లీ,మే 30 :** ఉగ్రవాద దాడుల్లో ప్రాణాలు కోల్పోయిన భారత పౌరుల పట్ల కనీస సానుభూతి వ్యక్తం చేయకపోగా.. భారత్ దాడుల తర్వాత పాక్‌లో చనిపోయినవారికి మాత్రమే సంతాపం తెలిపిన కొలంబియా ప్రభుత్వ వైఖరి తీవ్రంగా నిరాశపరిచిందని భారత ప్రతినిధి శశిథరూర్ వ్యాఖ్యానించారు. ఆపరేషన్ సిందూర్‌కు దారితీసిన పరిస్థితులు, భారత్ తీసుకున్న చర్యలను కొలంబియా అధికారులకు వివరించేందుకు తాము సిద్ధంగా ఉన్నట్లు శశిథరూర్ స్పష్టం చేశారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌లో ప్రాణాలు కోల్పోయిన వారికి కొలంబియా ప్రభుత్వం సంతాపం తెలపడంపై కాంగ్రెస్ నాయకుడు శశిథరూర్ అసహనం వ్యక్తం చేశారు. ఉగ్రవాదంపై పాకిస్థాన్ అనుసరిస్తున్న విధానాన్ని ఎండగట్టేందుకు భారత పార్లమెంటరీ అఖిలపక్ష ప్రతినిధి బృందాలు పలు దేశాల్లో పర్యటిస్తున్న సంగతి తెలిసిందే. అందులో శశిథరూర్ నాయకత్వంలోని బృందం ప్రస్తుతం కొలంబియాకు వెళ్లింది. ఈక్రమంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. ఉగ్రవాద దాడుల బాధితులపై సానుభూతి వ్యక్తపరచకుండా.. భారత్ దాడుల తర్వాత పాక్‌లో ప్రాణాలు కోల్పోయిన వారికి కొలంబియా ప్రభుత్వం సంతాపం తెలపడం మమ్మల్ని నిరాశ పరిచింది. మా ఆత్మరక్షణ హక్కును మాత్రమే మేము వినియోగిం చుకున్నాం. ఆపరేషన్ సిందూర్‌కు దారితీసిన పరిస్థితులను గురించి కొలంబియా అధికారులతో వివరంగా మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నాం. ఈ దేశం కూడా అనేక ఉగ్రదాడులను చూసింది. దాదాపు నాలుగు దశాబ్దాలుగా భారత్ అనేక దాడులను భరించింది. పాకిస్థాన్ తన సైనిక పరికరాలను వారి రక్షణ కోసం కాకుండా.. పక్క దేశాలపై దాడి కోసం వినియోగిస్తోంది. ఉగ్రదాడికి వ్యతిరేకంగా మాత్రమే మా విధానాలు ఉంటాయఅని థరూర్ పేర్కొన్నారు. పహల్గాం దాడి వెనక పాక్ ప్రాయోజిత ఉగ్రవాదం ఉందనడానికి భారత్ వద్ద కచ్చితమైన ఆధారాలున్నాయని థరూర్ వెల్లడించారు. ఈసందర్భంగా పాక్‌లోని మొత్తం రక్షణ పరికరాల్లో 81శాతం చైనా నుంచి అందుతున్నవేనని తెలిపారు. పాక్ తన సైనిక పరికరాలను రక్షణ కోసం కాకుండా.. పక్క దేశాలపై దాడి చేసేందుకు వినియోగిస్తోందని మండిపడ్డారు. ఉగ్రదాడికి వ్యతిరేకంగా మాత్రమే భారత్ విధానాలు ఉంటాయని ఈ సందర్భంగా శశిథరూర్ స్పష్టం చేశారు. ఇదే విషయాన్ని తాము అంతర్జాతీయ వేదికలపై కూడా ప్రస్తావించనున్నట్లు– థరూర్ వెల్లడించారు. పాకిస్థాన్ సీమాంతర ఉగ్రవాదంపై తాము జరుపుతున్న పోరు గురించి ప్రపంచ దేశాలకు వివరించేందుకు భారత్ మొత్తం ఏడు అఖిలపక్ష దౌత్య బృందాలను ఏర్పాటు చేసిన విషయం విదితమే. భారత పార్లమెంట్ అఖిలపక్ష ప్రతినిధి బృందాలు వివిధ దేశాల్లో పర్యటిస్తున్నాయి. ఇందులో భాగంగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ నేతృత్వంలోని బృందం ప్రస్తుతం కొలంబియాలో పర్యటిస్తోంది. ఈ సందర్భంగా థరూర్ అక్కడ మీడియాతో మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. కొలంబియా ప్రభుత్వ తీరుపై అసహనం వ్యక్తం చేశారు.

# రాహుల్‌ను విమర్శించే స్థాయా నీది

**ఎంపి రఘునందన్‌పై జగ్గారెడ్డి విమర్శలు**



**హైదరాబాద్,మే 30 :** బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావుపై టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీపై రఘునందన్ రావు పరిధి దాటి మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. శుక్రవారం గాంధీభవన్‌లో మీడియాతో జగ్గారెడ్డి మాట్లాడారు. ఏది పడితే అది మాట్లాడవద్దని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి మొట్టికాయలు వేస్తే.. రాహుల్ గాంధీ గురించి మాట్లాడుతు న్నారని చెప్పారు. రాహుల్ గాంధీని విమర్శిస్తే తాము చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు కాంగ్రెస్ చరిత్ర గురించి రఘునందన్‌కి ఏం తెలుసని జగ్గారెడ్డి ప్రశ్నించారు. 544 సంస్థానాలను దేశంలో విలీనం చేసిన చరిత్ర కాంగ్రెస్‌దని గుర్తుచేశారు. రఘునందన్ ఇంకోసారి రాహుల్ గాంధీ గురించి మాట్లాడితే తమ ప్రతాపం చూపిస్తామని హెచ్చరించారు. బీజేపీ నేతలు చిల్లరగా మాట్లాడితే తాను ఊరుకోనని వార్నింగ్ ఇచ్చారు. పీఏసీ కమిటీ–లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి అవకాశం ఇచ్చి ఉంటే బాగుండేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. తనకి ఏ కమిటీ–లో అవకాశం ఇచ్చినా సంతోషమేనని తెలిపారు. గాంధీ భవన్‌లో ఏ చిన్నపదవి ఇచ్చినా చేస్తానని స్పష్టం చేశారు. సీనియర్లకు అడ్వైజరీ కమిటీలో చోటు కల్పించడం మంచి పరిణామమని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

# టైరు పేలి బస్సు దగ్ధం

**సూర్యాపేట,మే 30 :** సూర్యాపేట జిల్లా మోతె మండల కేంద్రం సమీపంలోని సూర్యాపేట–ఖమ్మం జాతీయ రహదారిపై బస్సు దగ్ధమైంది ఖమ్మం వెళుతుండగా ప్రైవేటు– ట్రావెల్స్ బస్సు టైరు పేలి మంటలు చెలరేగాయి. అనంతరం మంటలు వ్యాపించి పూర్తిగా దగ్ధమైంది. ప్రమాద సమయంలో డ్రైవర్ ఒకరే ఉండటం, బస్సు నుంచి దూకేయడంతో ప్రాణనష్టం జరగలేదు. అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలికి చేరుకొని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.

# ఎసి కంప్రెసర్ పేలి అగ్నిప్రమాదం

**హైదరాబాద్,మే 30 :** ఎసి కంప్రెసర్ పేలడంతో అగ్నిప్రమాదం సంభవించిన సంఘటన హైదరాబాద్‌లోని మధురానగర్‌లో శుక్రవారం చోటుచేసుకుంది. మధురానగర్‌లోని రెసిడెన్షియల్ బిల్డింగ్‌లో ఎసి కంప్రెసర్ పేలిపోయింది. జి ప్లస్ 5 బిల్డింగ్ రెండో అంతస్థులోని ఎసి కంప్రెసర్ పేలడంతో ఒక్కసారిగా మంటలు ఎగసిపడ్డాయి. దీంతో అపార్ట్‌మెంట్ ప్రాంతంలో పొగలు దట్టంగా కమ్ముకున్నాయి. వెంటనే స్థానికులు అగ్నిమాపక శాఖ సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పి వేశారు.అగ్నిప్రమాదంలో ఎలాంటి ప్రాణనష్టం జరగపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.




# తెలంగాణ గుండెపై గులాబీ కుంపటి!

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో కూడా తెలంగాణ ఎప్పుడూ ఇంతగా దోపిడీకి గురికాలేదు. ఉమ్మడి ఎపిని పాలించిన నేతలు ఎప్పుడూ ఇంతగా అడ్డంగా తెలంగాణను దోచుకోలేదు. అలాగే రాష్ట్రం అప్పులపాలు కాలేదు. ఒక్క కుటుంబం గుప్పిట్లోనే అధికారం ఉండిపోలేదు. ప్రజల ధనమానప్రాణాల పునాదుల మీద ఏర్పడ్డ తెలంగాణ కల్వకుంట్ల కుటుంబం చేతిలో దగాపడ్డది. దోపిడీకి గురయ్యింది. ఇది ముమ్మాటికీ నిజం. కళ్లకు కనిపిస్తున్న నిజం. తెలంగాణ కోసం రోడ్డున పడ్డ ఎందరో మోసపోయారు. ఓ కుటుంబ తెలంగాణను అప్పులపాటు చేసి, తమ బతుకుల బాగుచేసుకుని దర్జాగా వెలుగుతోంది. ఇంతగా డబ్బులు ఎక్కడివి. తెలంగాణను దోచుకున్నారని బిజెపి అంటోంది. కాంగ్రెస్ అంటోంది. కానీ దోపిడీని రుజువు చేసి ఆ కుటుంబ ఆస్తులను జప్తు చేసే కార్యక్రమం మాత్రం జరగడం లేదు. కాళేశ్వరం కెసిర్‌కు ఎటిఎం లాగా మారిందని ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షాలు పదేపదే ఆరోపించినా చర్యలు మాత్రం తీసుకోలేదు. అంటే రాజకీయ పార్టీలన్నీ ఒక్కటే. పరస్పరం దూషించు కుంటాయే తప్ప తప్పులు చేసిన వారిని దోషిగా నిలబెట్టలేరు. కెసిఆర్ కుటుంబం ఉద్యమకారులకు ద్రోహం చేసింది. ప్రాణాలు త్యాగం చేసిన కుటుంబాలను మోసం చేసింది. అప్పులు చేసి ప్రజలను కూడా దగా చేసింది. ఇంతగా తెలంగానను దోపిడీ చేసిన పార్టీ టిఆర్ఎస్, బిఆర్ఎస్ తప్ప మరోటి కాదు. ఇప్పుడు ఆ పార్టీలో అధికారం కోసం లేదా పెత్తనం కోసం జరుగుతున్న పోరాటమే కవిత తిరుగుబాటు తప్ప మరోటి కాదు. ఇది ఏమాత్రం ప్రజలకు సంబంధం లేనిది. ఇకపోతే సొంత ఇల్లునే చక్కబెట్టుకోలేని కెసిఆర్ గత పదేళ్లుగా తెలంగాణను ఎలా పాలించారో తెలుసు కోవచ్చు. ఆయన ఓ అసమర్థ నేత అని అప్పుడూ.. ఇప్పుడూ రుజువు అవుతోంది. సిఎంగా కెసిఆర్ ప్రజలను ఎందుకు కలవాలని, తండ్రిని ఇంట్లోనే మూలన కూర్చుండబెట్టిన కెటిఆర్ పెత్తనం చేసేందుకు చేసిన ప్రయత్నాలే ఇప్పుడు పంచాయితీకి కారణమని భావించాలి. కెసిఆర్ నాయకత్వాన్ని కెటిఆర్ గుప్పిట్లో పెట్టుకున్న కారణంగానే సహించలేక సోదరి కవిత తిరుగబాటు ప్రకటించింది. ఇక్కడ తనకూ కొంత పెత్తనం దక్కక పోవడంతో పాటు, ఉమ్మడి ఆస్తుల విషయంలోనూ పంచాయితీ ఉన్నట్లుగా కనిపిస్తోంది. ఎన్నికల్లో అధికారం కోల్పోయాక అసెంబ్లీకి రాకుండా, పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనకుండా కెసిఆర్ చేసిన తప్పిదం వల్ల కెటిఆర్ చెలరేగి పోతున్నారు. ఇప్పుడు ఆయన కెసిఆర్ నాయకత్వాన్ని సవాల్ చేసే విధంగా తనకు అనుకూలంగా కోటరీని మలచుకున్నారు. పార్టీని తన గుప్పిట్లో పెట్టుకున్నారు. హరీష్ రావును దూరం పెట్టారు. ఇదో రకంగా కెసిఆర్ అసమర్థతకు నిదర్శనంగా చూడాలి. బీఆర్ఎస్‌ను బీజేపీలో విలీనం చేసే కుట్ర జరుగుతోందని కవిత ఇప్పుడు చెప్పడం కాదు..ఎప్పుడో జరిగింది. బిఆర్ఎస్ కోసమే ఎంపి ఎన్నికల్లో సైలెంట్ అయ్యారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీ చేయలేదు. కేసుల భయంతోనే ఇదంతా చేస్తున్నారని ప్రజలు ఎప్పుడో గమనించారు. లిక్కర్ కేసులో అడ్డంగా బుక్కయిన కవిత ఇప్పుడు నీతులు మాట్లాడితే ప్రజలు నమ్మరు. ఈ కుటుంబంలో అందరూ అవినీతిపరులే అనడానికి ఎలాంటి సందేహం అక్కర్లేదు. తమ కులం వారికే పదవులు కట్టబెట్టడం, తెలంగాణతో సంబంధం లేని వారికి అధికారాలు కట్టబెట్టడం,కాంట్రాక్టులు కట్టబెట్టడం, తెలంగాణ పోరాటం చేసిన వారిని దూరం పెట్టడం అన్నీ ఓ క్రమపద్ధతిలో తమ దోపిడీకి అనుకూలంగా తీసుకున్న నిర్ణయాలే అని చెప్పకతప్పదు. జయశంకర్ సార్ నుంచి కోదండరామ్ సార్ వరకు అందరూ దగాపడ్డవారే. ఎందుకంటే బిఆర్ఎస్ అన్నది కేవలం ముగ్గురు వ్యక్తుల ఆధిపత్యంలో నడిచింది. కెసిఆర్, కెటిఆర్, కవితలే దానికి బాస్‌లు. మిగీ ఎవరున్నా వారంతా పైకి కనిపించే డమ్మీలే. తనకు, కేసీఆర్ మధ్య దూరం పెంచే కుట్ర జరుగుతోందని కవిత అంటున్నారు. తనను దూరం చేస్తే ఎవరికి లాభమో అందరికీ తెలుసునని, కావాలనే తనను ఎంపీ ఎన్నికల్లో ఓడించారని కూడా కవిత భగ్గుమన్నారు. ప్రజలను వెన్నుపోటు పొడిచిన వారికి కటుఉంబంలో కూడా వెన్నుపోట్లు పొడవడానికి వెరవరని కవిత వ్యాఖ్యలే చెబుతున్నాయి. తెలంగాణను అడ్డంగా నిలువునా దోచుకున్న తరవాత ఇప్పుడు కవిత సామాజిక తెలంగాణ సాధన కోసం తాను పోరాడుతానని అంటే నమ్మడానికి తెలగాణ ప్రజలు సిద్దంగా లేరని గుర్తించడం మంచిది. దోచుకుంది చాలు. ఇక సొంత రాజకీయాలు తేల్చుకుని తెలంగాణను ప్రశాంతంగా బతకనీయాలి. ఎందుకంటే కెసిఆర్ కుటుంబం చేసిన అప్పుల కారణంగా తెలంగాణ వందేళ్లు వెనక్కి పోయింది. బంగారు తెలంగాణ అంటూ కెసిఆర్ తన కుటుంబాన్ని 24 క్యారట్ల గోల్డ్‌గా మార్చుకున్నారు. ఈ క్రమంలో తాజా ఎపిసోడ్ అన్నది కేవలం అధికారం కోసం రాజకుటుంబంలోజరిగే పోరాటం లాంటిదే. సొంత కుటుంబ సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకుంటున్నారని చెప్పక తప్పదు. అధికారంలోకి వచ్చేందుకే ఇలాంటి కుతంత్రాలకు వారు తెగగబడతారని కూడా అనుకోవాలి. ఉద్యమకారుల గొంతులను కొడుకు, బిడ్డలు కోశారు. అందులో కవిత పాత్ర కూడా ఉంది. ఎంతో మంది రాజకీయ జీవితాలతో ఆడుకున్న కుటుంబం వాళ్ళది. సొంత కుటుంబాన్ని మేనేజ్ చేసుకోలేని వ్యక్తి కెసిఆర్. అలాంటి కెసిఆర్ తెలంగాణను మళ్ళీ ఎలా పాలిస్తారని ప్రశ్నించుకోవాల్సిన సమయమిది. కేసీఆర్ చేతుల్లో రాష్ట్రం ఉంటే తెలంగాణ నాశనం అవుతుందని రుజువు అయ్యింది. కాళేశ్వరం లాంటి పనికి రాని ప్రాజెక్టులు కట్టి.. అప్పులు తెచ్చి ప్రజలపై భారం మోపారు. అధికారం లేకపోతే ఒక్క నిముషం కూడా ఉండలేని కుటుంబం అని.. తేల్చేసారు. సొంత కుటుంబం సభ్యులు ఒకరి గొంతు ఒకరు కోసుకోవడానికి వెనకాడరని కవిత రుజువు చేశారు. అందుకే కవిత ఎపిసోడ్‌తో ప్రజలకు ఎలాంటి సంబంధం లేదన్నది నూటికినూరుపాళ్లు నిజం. టీఆర్ఎస్ పెట్టడానికి, అధికారంలోకి రావడానికి కృషి చేసిన వేలమంది గొంతులు తడిగుడ్డతో కోసిన చరిత్ర కల్వకుంట్ల కుటుంబానిది. అధికారం కోసం మాత్రమే వీరు రాజకీయం చేస్తున్నారు.కేసీఆర్‌ను మరోసారి అధికారంలో కూర్చోబెట్టడానికి ప్రజలు సిద్ధంగా లేరని తేలింది. కాంగ్రెస్ విఫలం అయితే...ప్రజలు మరో ప్రత్యామ్నాయం చూసుకుంటారే తప్ప కెసిఆర్‌ను, ఆయన కుటుబాన్ని మాత్రం ఇక నమ్మరు.

# కంటితుడుపు మద్దతు ధరలు

## ఉత్పత్తి వ్యయం పెరిగినా పట్టించుకోని కేంద్రం

## స్వామినాధన్ కమిషన్ సిఫార్సులపై చర్చించాలి



**న్యూఢిల్లీ,మే 30 :** వ్యవసాయ రంగం సంక్షోభం నుంచి బయటపడ్డానికి 2006లో స్వామినాథన్ కమిషన్ కొన్ని విలువైన సూచనలు చేసింది. పంట ఉత్పత్తి వ్యయానికి 50 శాతం అదనంగా కలిపి గిట్టుబాటు ధర కల్పించాలని సిఫార్సు చేసింది. పాలకులు దానిని పట్టించుకున్నదే లేదు. పదకొండేళ్ళుగా మోడీ ప్రభుత్వం రైతులను ఉద్ధరిస్తున్నామంటూ..గా గొప్పలు చెప్పుకుంటూ, ఆచరణలో తీవ్ర ద్రోహానికి పాల్పడుతోంది. ఈ ఏడాది వరి మద్దతు ధర కేవలం రూ.69 పెంచింది. సాగు వ్యయం చాంతాడులా పెరిగితే అది అందించిన సాయం లేశమాత్రమే. మొక్కజొన్న, కంది, మినుము, వేరుశనగ వంటి పంటలకు నిజమైన వృద్ధి రేటు– ఒక శాతం కన్నా తక్కువగానే ఉంది. ఒక క్వింటా వరి ఉత్పత్తికి జాతీయ సగటు– వ్యయం రూ.3135 కాగా, మోడీ ప్రభుత్వం ఇప్పుడు ఘనంగా ప్రకటించిన మద్దతు ధర రూ.2369. పత్తికి రూ.16 వేల మేర కనీస మద్దతు ధర ఉండాలని తెలంగాణ ప్రభుత్వం ఈ ఏడాది ప్రతిపాదించింది. కేంద్రం తన మద్దతును రూ.7710కే పరిమితం చేసింది. రాగులు, జొన్న, నువ్వులు, కంది వంటి పంటల విషయంలోనూ ఇదే దుస్థితి! మోడీ ప్రభుత్వ మద్దతు ధరల ప్రహసనం కేవలం కంటితుడుపునకే తప్ప – రైతుల కష్టనష్టాలను, కన్నీరునూ అరికట్టటానికి కాదని అర్థమవుతోంది. దేశ ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయరంగం కీలకమైన భూమిక వహిస్తోంది. కోట్లాది మంది రైతుల, వ్యవసాయ కార్మికుల, కౌలుదారుల అమూల్యమైన శ్రమ తగిన ప్రతిఫలం పొందకుండానే దేశంలోని అన్ని తరగతుల ప్రజలకు ఆహారంగా సమకూరుతోంది. వ్యవసాయం కార్పొరేటీకరణ చెందితే– మధ్య తరగతి ప్రజలు సైతం ఆహార ధాన్యాలను కొనుక్కోవటానికి పెద్దఎత్తున ఖర్చు పెట్టాల్సి ఉంటుంది. భారతదేశపు లక్షలాది గ్రామాల్లో ఉన్న రైతులను, వ్యవసాయ కార్మికులను, వారంతా ఆధారపడే వ్యవసాయరంగాన్ని కాపాడుకోవడం దేశంలోని ప్రజలందరి కర్తవ్యం. అందుకోసం ఎంఎస్ స్వామినాథన్ కమిషన్ ప్రతిపాదించిన సిఫార్సులు అమలు చేయాలని రైతులూ, రైతు సంఘాలూ చాలా ఏళ్లుగా సాగిస్తున్న పోరాటంలో నిజాయితీపై చర్చించాలి. రైతుకు మద్దతు ఇవ్వడం అంటే దేశపు వెన్నెముకకు అండగా నిలబడడమేనని గుర్తించాలి. మద్దతు ధరల విషయంలో కేంద్ర ప్రభుత్వం అన్నదాతలకు మళ్లీ అన్యాయం చేసింది. ఉత్పత్తి వ్యయంతో సంబంధం లేకుండా బుధవారం 14 ఖరీఫ్ పంటలకు కనీస మద్దతు ధరలు ప్రకటించింది. రాష్ట్ర ప్రభుత్వాల ప్రతిపాదనలను, రైతు సంఘాల విజ్ఞప్తులను బుట్టదాఖలు చేసి, కంటితుడుపు తతంగంగా ధరల నిర్ణయం చేసింది. రైతులను ఆదుకోవడంలో తమ ప్రభుత్వం అద్భుతంగా పనిచేస్తుందని స్వీయభజన చేసుకునే బిజెపి దగాకోరుతనానికి కనీస మద్దతులో కొరవడ్డ చిత్తశుద్ధే ఒక ఉదాహరణ. ఏటేటా పెరుగుతున్న పెట్టు–బడికి, మద్దతు ధరకీ లంగరు అందక తీవ్ర నష్టాల్లో కూరుకుపోతున్న రైతాంగం దాదాపు నాలుగు దశాబ్దాలుగా రక్షణ కోసం గావుకేక వేస్తోంది. 1995 – 2022 మధ్య దేశంలో 3 లక్షల 96 వేల 438 మంది రైతులు ఆత్మహత్యకు పాల్పడ్డారని ప్రభుత్వ గణాంకాలే చెబుతున్నాయి. వ్యవసాయం బతుకు భరోసా ఇవ్వక ప్రతిరోజూ దేశంలో 33 మంది అన్నదాతలు ప్రాణాలు తీసుకుంటున్నట్టు లెక్కలు చెబుతున్నాయి. రైతు కన్నీరు కార్చిన చోట అభివృద్ధికి, ఆధునికతకీ అర్థమే లేదని సామాజికవేత్తలు తరచూ ఉటంకిస్తారు. మరి ఏటా ఇంతమంది రైతుల ఉసురు తీసుకుంటున్నా పాలకులు సీరియస్‌గా ఆలోచించడం లేదు.

కిసాన్ క్రెడిట్ కార్డుల ద్వారా రుణ పథకాన్ని కొనసాగించటం గురించి గొప్పగా చెబుతూనే– దీనివల్ల ఖజానాపై రూ.15 వేల 640 కోట్ల భారం పడుతుందని కేంద్రమంత్రి అశ్వనీ వైష్ణవ్ వాపోయారు. కొన్ని లక్షల కోట్ల వ్యయప్రయాసలను నిత్యం మోస్తున్న రైతులకు అందించే రుణ సహాయాన్ని 'భారం'గా భావించటం లోనే ఈ పాలకుల మొసలి కన్నీరు బయటపడుతుంది. కేంద్ర ప్రభుత్వం అరకొరగా అందిస్తున్న రూ.6 వేల పిఎం కిసాన్‌లో నమోదైన రైతుల సంఖ్య 9 కోట్ల 70 లక్షలు మాత్రమే! కార్పొరేట్లకు ఏటా లక్షల కోట్ల లబ్ధి చేకూర్చే మోడీ ప్రభుత్వం ఈపాటి సహాయానికే గొప్పలు చెప్పుకోవడం సరికాదు

# 370 ఆర్టికల్ రద్దు సమర్ధనీయం

## ఆ ప్రాంత ఇప్పడు దేశంలో మమేకం అయ్యింది

## అక్కడ ప్రజాప్రభుత్వ పాలన సాగుతోంది


## కాంగ్రెస్ సీనియర్ నేత సల్మాన్ ఖుర్షీద్



**న్యూఢిల్లీ,మే 30 :** జమ్మూ కశ్మీర్‌కు సంబంధించిన ఆర్టికల్ 370ని రద్దు చేయడాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, ఎంపీ సల్మాన్ ఖుర్షీద్ స్వాగతించారు. ఆర్టికల్ 370 జమ్మూ కశ్మీర్‌కు స్వయం ప్రతిపత్తి కల్పిస్తుందన్నారు. తద్వారా దేశంలోనే ఆ రాష్ట్రం ఉన్నా.. మిగిలిన ప్రాంతాలతో వేరుగా ఉన్నట్లు– ఒక భావన అయితే తమకు ఉండేదన్నారు. కానీ ఈ ఆర్టికల్ రద్దుతో ఆ భావన తమలో పూర్తిగా పోయిందని తెలిపారు. ఈ ఆర్టికల్ రద్దు అనంతరం ఆ రాష్ట్ర ప్రజల నుంచి సానుకూల స్పందన వచ్చిందన్నారు. ఆ క్రమంలో జమ్మూ కశ్మీర్ అసెంబ్లీకి జరిగిన ఎన్నికల్లో 65 శాతం మేర పోలింగ్ నమోదయిందని గుర్తు చేశారు. దీంతో రాష్ట్రంలో ప్రజలు ఎన్నుకున్న ప్రభుత్వం ఏర్పా–టైందని వివరించారు. ఇండినేషియాలో పర్యటనలో భాగంగా అక్కడి మేధావులు, విద్యా సంస్థల ప్రతినిధులతో విదేశీ వ్యవహారాల శాఖ మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఏప్రిల్ 22వ తేదీన పహల్గాంలో ఉగ్రదాడి కారణంగా 26 మంది మరణించారు. ఈ దాడి వెనుక పాకిస్థాన్ హస్తం ఉందనే స్పష్టమైన సాక్ష్యాలను భారత్ సంపాదించింది. సీమాంతర ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ చర్యలను ప్రపంచానికి చాటాలని భారత్ భావించింది. అందుకోసం వివిధ రాజకీయ పార్టీలకు చెందిన 7 బృందాలను కేంద్రం ఏర్పాటు– చేసింది. ఈ ఏడు బృందాలు వివిధ దేశాల్లో పర్యటిస్తూ.. ఆ యా దేశాల వేదికగా ఉగ్రవాదంపై పాక్ అనుసరిస్తున్న వైఖరిని ఎండగడుతున్నాయి. ఆ క్రమంలో జేడీ యూ ఎంపీ సంజయ్ కుమార్ ఝా నేతృత్వంలో ఓ ఎంపీల బృందం ఇండోనేషియా, మలేషియా, దక్షిణ కొరియా, జపాన్, సింగపూర్‌లో పర్యటిస్తుంది. ఈ బృందంలో కాంగ్రెస్ పార్టీ ఎంపీ సల్మాన్ ఖుర్షీద్ సభ్యుడిగా ఉన్నారు. 2019, ఆగస్టులో జమ్మూ కాశ్మీర్‌కు సంబంధించిన ఆర్టికల్ 370ని మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన సంగతి తెలిసిందే. అయితే గతేడాది ఆగస్టులో జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీతో జత కట్టి బరిలో నిలిచిన నేషనల్ కాన్ఫరెన్స్‌కు ఆ రాష్ట్ర ఓటరు పట్టం కట్టాడు. దీంతో నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం జమ్మూ కాశ్మీర్ అసెంబ్లీలో ఈ ఆర్టికల్ 370ని పునరుద్ధరించాలంటూ ఒమర్ ప్రభుత్వం తీర్మానం చేసింది. ఈ తీర్మానంపై బీజేపీ మండిపడింది. మరోవైపు.. కాంగ్రెస్ పార్టీ ఎంపీ శశిథరూర్ ఇప్పటికే బీజేపీకి అనుకూలంగా వ్యాఖ్యలు చేయడమే కాకుండా.. ఆ పార్టీ ఎంపీలతో కలిసి సెల్ఫీలు దిగుతున్నారంటూ పార్టీ అధిష్టానం కాస్తా గుర్రుగా ఉంది. అలాంటి వేళ.. కాంగ్రెస్ పార్టీకి చెందిన మరో ఎంపీ సైతం ఆర్టికల్ 370 రద్దును స్వాగతించడం పట్ల ఆ పార్టీ అధిష్టానం ఆయనపై ఎలా వ్యవహరిస్తుందోననే సందేహాలు వ్యక్తమవుతున్నాయి.

# శనీశ్వర అనుగ్రహం పొందాలి !

**(ఆధ్యాత్మిక చింతన )**



శనిప్రభావం వల్ల మంచీచెడూ రెండూ జరుగుతాయి. శనీశ్వరుడి వల్ల మంచే ఎక్కువగా జరుగుతుంటుంది. అలాగే శనీశ్వరుడిని ఆరాధిస్తే పరిహారం కూడా అవుతుంది. అందుకే ల శని అని పిలువకూడదు... శనీశ్వరుడు అనే పిలవాలని అంటారు. ఎందుకంటే.. శనీశ్వరుడి ప్రభావం వద్దే వద్దు అనుకునే వారే అధికంగా ఉంటారు. ఏలినాటి శని, అష్టమ శని, అర్ధాష్టమ శని అనే ఈ పేర్లు వింటేనే చాలామంది వణికి పోతారు. కానీ శనీశ్వరుడు ఇచ్చే విశేషాలను గురించి తెలుసుకుంటే.. శనిప్రభావంతో ఏర్పడే నష్టాలను చూసి జడుసుకోము. శనీశ్వరుడిని ఆరాధిస్తాం. అదెలా గంటే? నీలాంజన సమాభాసం రవిపుత్రం యమాగ్రజం ఛాయా మార్తాండ సంభూతం తం నమామి శనైశ్చరం' అంటారు.నీలాంజనం– అంటే నల్లటి కాటుక రూపంలో ఉండే వాడని, రవిపుత్రం అంటే.. సూర్యుని పుత్రుడని, యమాగ్రజం–అంటే యమునికి సోదరుడని, ఛాయా మార్తాండ సంభూతం .ఛాయాదేవికి మార్తాండుడికి అంటే సూర్యునికి జన్మించిన వాడైన శనీశ్వరునికి నమస్కరిస్తున్నానని అర్థం.ఈ శ్లోకాన్ని స్మరిస్తే శనీశ్వరుడు మిమ్మల్ని ల అనుగ్రహిస్తాడు. శనీశ్వరుడిని మనం ఎప్పుడు శని శని శని అని పిలవకూడదు. 'శనీశ్వరుడు' అని మాత్రమే అనాలి.ఈశ్వర శబ్దం ఎక్కడైతే ఎక్కువగా ఉందో అక్కడ ఐశ్వర్యం ఉంటుంది. శివుడిని ఈశ్వరుడు అంటాం. మహేశ్వరుడు అని కూడా అంటాం. అలాగే వేంకటేశ్వర స్వామి వారి పేరులో కూడా వెంకట ఈశ్వరుడు అని వుంది. ఈశ్వర శబ్దం ఉండబట్టే వెంకన్న కలియుగ దైవంగా మారాడు. కోరిన కోరికలు నెరవేరుస్తున్నాడు. అలాగే శనినామధేయంలోనూ ఈశ్వరుడు అనే శబ్దం రావడంతో శనీశ్వరుడు కూడా శివునిలా, వెంకటేశ్వరుడిలా మనల్ని అనుగ్రహిస్తా దని విశ్వాసం. శనీశ్వరుడంటే భయపడాల్సిన అవసరం లేదు.నవగ్రహాలను పూజించేటప్పుడు శనీశ్వరుడిని భక్తిగా నమస్కరిం చుకుంటే సరిపోతుంది. అలాగే ఆయనకు నీలం రంగు, నలుపు రంగు వస్త్రాలను ఎక్కువగా ధరించడం.. శనీశ్వరునికి ప్రీతికరమైన చిమ్మిలి...ని ( నువ్వులు వేయించి ,బెల్లంతో కలిపి దంచిన ఆహార పదార్థము ...అదే నువ్వుల పిండి ...దీనిని నాగుల చవితి రోజున కూడా తయారు చేస్తారు.. వేయించ కుండా తయారు చేస్తే ఎక్కువ కాలము నిల్వ వుండదు). నివేదనం చేయడం ద్వారా, శివారాధన చేయడం ద్వారా శనీశ్వరుని అనుగ్రహం పొందవచ్చు. తద్వారా శనిగ్రహ ప్రభావంతో ఏర్పడే దోషాలు.. యోగ ఫలితాలను ఇస్తాయి. శనీశ్వరుని ప్రభావంతో కొన్ని కష్టాలు కలిగినా.. ఆయనను పూజించడం, గౌరవించడం ద్వారా ఆయన అనుగ్రహం లభిస్తుంది.కానీ శనిప్రభావం రావాలని మనం కోరుకోవాలి. ఎందుకంటే శనీశ్వరుడు మిమ్మల్ని కొద్దిగా పీడించాడంటే దానికి వందరెట్లు యోగాన్ని, ఐశ్వర్యాన్ని కలిగించి వెళ్తాడు. శనీశ్వరుడి ప్రభావం వద్దనుకుంటే.. యోగం, ఐశ్వర్యం కూడా వద్దనుకోవాల్సిందే. శనీశ్వరుడిని చక్కగా నీలిరంగు పుష్పాలతో అలంకరణ చేయించి.. పూజించండి. శివారాధన చేయాలి. హనుమంతారాధన, అయ్యప్ప స్వామి ఆరాధన చేయడం ద్వారా శనీశ్వరుని అనుగ్రహం పొందవచ్చునని జ్యోతిష్య నిపుణులు సూచిస్తున్నారు.

# క్రికెటర్ వైభవ్ సూర్యవంశీకి మోడీ అభినందనలు

## పాట్నా ఎయిర్‌పోర్టులో తల్లిదండ్రులతో సహా మోడీతో భేటీ

**పాట్నా,మే 30 :** ప్రధాని మోడీని యువ క్రికెటర్ వైభవ్ సూర్యవంశీ కలిశారు. పాట్నా ఎయిర్‌పోర్టులో తల్లిదండ్రులతో కలిసి వైభవ్ సూర్యవంశీ.. మోడీని కలిశారు. చిన్న వయసులో రాజస్థాన్ రాయల్స్ తరపున ఐపీఎల్‌లో ఆడిన వైభవ్ సూర్యవంశీ రికార్డులు సృష్టించాడు. దేశ వ్యాప్తంగా సీనియర్ క్రికెటర్ల నుంచి, ప్రముఖుల నుంచి ప్రశంసలు అందాయి. తాజాగా ప్రధాని మోడీ కూడా భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ప్రధాని మోడీ ఎక్స్ ట్విట్టర్‌లో ఫొటోలు పోస్ట్ చేశారు. 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ 2025 ఐపీఎల్‌లో మెరుపులు సృష్టించాడు. రాజస్థాన్ రాయల్స్ తరపున ఆడి సరికొత్త చరిత్ర సృష్టించాడు. గతేడాది జెద్దాలో జరిగిన మెగా వేలంలో రాజస్థాన్ రాయల్స్ రూ.1.1 కోట్లకు కొనుగోలు చేసింది. అప్పుడు వైభవ్ వయసు కేవలం 13 సంవత్సరాలు. ఏప్రిల్ 19న జైపూర్‌లోని సవాయ్ మాన్సింగ్ స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్స్‌తో జరిగిన మ్యాచ్‌తో ఐపీఎల్‌లోకి ఎంట్రీ- ఇచ్చాడు. శార్దూల్ ఠాకూర్ వేసిన మొదటి బంతికే సిక్స్ కొట్టి సూపర్ అనిపించుకున్నాడు. ఇక అప్పటి నుంచి వెనక్కి తిరిగి చూడలేదు. వరుసగా జరిగిన ఏడు మ్యాచ్‌ల్లో మెరుపులు సృష్టించాడు. 36 సగటు-తో 252 పరుగులు, 206.55 స్ట్రయిక్ రేట్‌తో యశస్వి జైస్వాల్‌తో బలమైన ఓపెనింగ్ భాగస్వామ్యాన్ని నెలకొల్పాడు. ఈక్రమంలో ప్రధాని మోడీ సూర్యవంశీని అభినందించారు. మంచి భవిష్యత్ ఉందని, ఇలాగేముందుకు సాగాలని ఆకాంక్షించారు.



# క్వాలిఫయర్-2కు ముంబై

### రోహిత్ హాఫ్ సెంచరీ
### పోరాడిన సాయి సుదర్శన్
### గుజరాత్ ఇంటికి



ముల్లన్‌పూర్: ఆల్‌రౌండ్‌షోతో చెలరేగిన ముంబై ఇండియన్స్ క్వాలిఫయర్-2కి అర్హత సాధించింది. బ్యాటర్లు కలిసికట్టుగా కదం తొక్కడంతో పాటు బౌలర్లు కీలక సమయాల్లో వికెట్లు తీసి ప్రత్యర్థిని దెబ్బతీశారు. దీంతో శుక్రవారం గుజరాత్ టైటాన్స్‌తో జరిగిన ఎలిమినేటర్ మ్యాచ్‌లో 20 పరుగుల తేడాతో గెలిచింది. తద్వారా ఆదివారం పంజాబ్‌తో పోరుకు సిద్ధమైంది. ఇందులో గెలిచిన జట్టు బెంగళూరుతో ఫైనల్లో తలపడుతుంది. ఇక భారీ ఛేదనలో సాయి సుదర్శన్ (49 బంతుల్లో 10 ఫోర్లు, 1 సిక్స్‌తో 80) అద్భుతంగా పోరాడినా అతడికి పెద్దగా సహకారం అందలేదు. లీగ్ ఆరంభం నుంచి దాదాపు టేబుల్ టాపర్‌గానే కొనసాగిన టైటాన్స్ చివరకు ప్లేఆఫ్స్ నుంచి నిష్క్రమించక తప్పలేదు. ముందుగా ముంబై 20 ఓవర్లలో 5 వికెట్లకు 228 పరుగులు చేసింది. రోహిత్ (50 బంతుల్లో 9 ఫోర్లు, 4 సిక్సర్లతో 81), బెయిర్‌స్టో (22 బంతుల్లో 4 ఫోర్లు, 3 సిక్సర్లతో 47), సూర్యకుమార్ (20 బంతుల్లో 1 ఫోర్, 3 సిక్సర్లతో 33) వేగంగా ఆడారు. ప్రసిద్ధ్, సాయి కిశోర్‌లకు రెండేసి వికెట్లు దక్కాయి. ఆ తర్వాత ఛేదనలో గుజరాత్ 20 ఓవర్లలో 6 వికెట్లకు 208 పరుగులు చేసి ఓడింది. సుందర్ (48), రూథర్‌ఫోర్డ్ (24) ఓ మాదిరిగా ఆడారు. బౌల్ట్‌కు రెండు వికెట్లు దక్కాయి. ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా రోహిత్ నిలిచాడు.

**చివర్లో తడబాటు:**

భారీ ఛేదనలో గుజరాత్‌కు తొలి ఓవర్‌లోనే గట్టి ఝలక్ తగిలింది. కెప్టెన్ గిల్ (1)ను పేసర్ బౌల్ట్ ఎల్బీగా వెనక్కి పంపాడు. కానీ మరో ఓపెనర్ సాయి సుదర్శన్ మాత్రం తన పోరాటాన్ని కొనసాగించాడు. కానీ విజయం ఖాయమనుకున్న దశలో కీలక వికెట్లు తీసిన ముంబై బౌలర్లు మ్యాచ్‌ను తమ వైపునకు తిప్పేశారు. ఆరంభంలో సాయి, వన్‌డౌన్ బ్యాటర్ కుశాల్‌తో కలిసి ఇన్నింగ్స్‌ను చక్కదిద్దాడు. అలాగే పవర్‌ప్లేలో జట్టు 66/1 స్కోరు చేసింది. ఆ వెంటనే స్పిన్నర్ శాంట్నర్ ఓవర్‌లో కుశాల్ హిట్ వికెట్‌గా వెనుదిరిగాడు. అయితే సాయి మాత్రం ఎదురుదాడి ఆపలేదు. ఈ దశలో మ్యాచ్ గుజరాత్ వైపే కనిపించింది. కానీ బుమ్రా 14వ ఓవర్‌లో సూపర్ యార్కర్‌తో సుందర్‌ను బౌల్డ్ చేయడంతో సీన్ మారిపోయింది. అప్పటికి మూడో వికెట్‌కు 84 పరుగుల భాగస్వామ్యం జత చేరింది. ఆ తర్వాత పేసర్ గ్లీసన్ టైటాన్స్‌కు గట్టి షాక్ ఇస్తూ సుదర్శన్‌ను బౌల్డ్ చేయడంతో టైటాన్స్ చేసేదేమీ లేకపోయింది. దీనికి తోడు బుమ్రా 18వ ఓవర్‌లో 9 పరుగులే ఇవ్వడంతో సమీకరణం మరింత క్లిష్టంగా మారింది. రూథర్‌ఫోర్డ్ (24)ను బౌల్ట్ అవుట్ చేయడంతో చివ రి ఆరు బంతుల్లో టైటాన్స్‌కు 24 పరుగులు అవసరమయ్యాయి. కానీ మూడు పరుగులే రావడంతో ముంబై సంబరాల్లో మునిగింది.

**కలిసికట్టుగా..:**

టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన ముంబై ధనాధన్ ఆటతీరుతో హోరెత్తించింది. క్రీజులోకి దిగిన ప్రతీ బ్యాటర్ గుజరాత్ బౌలర్లపై ఆధిపత్యం చూపాడు. దీనికి తోడు వారి ఫీల్డింగ్ వైఫల్యం కూడా కలిసివచ్చింది. రికెల్టన్ స్థానంలో బరిలోకి దిగిన ఓపెనర్ బెయిర్‌స్టో తుఫాన్ ఇన్నింగ్స్‌తో ఆకట్టుకోగా.. మరో ఓపెనర్ రోహిత్ నిలకడగా కొనసాగాడు. చివర్లో హార్దిక్ ఫినిషింగ్ టచ్ ఇవ్వడంతో భారీ స్కోరు సాధ్యమైంది. వాస్తవానికి రోహిత్ మూడు పరుగుల వద్ద ఉన్నప్పుడు కొట్జీ సులువైన క్యాచ్‌ను వదిలేశాడు. అలాగే 12 పరుగుల వద్ద కీపర్ కుశాల్ కూడా అందుకోలేకపోయాడు. అటు బెయిర్‌స్టో నాలుగో ఓవర్‌లో 6,4,6,6,4తో 26 పరుగులు రాబట్టాడు. ఇక ఆరో ఓవర్‌లో రోహిత్ 6,4,4తో పవర్‌ప్లేలో జట్టు 79 పరుగులు సాధించింది. బెయిర్‌స్టో జోరుకు ఎనిమిదో ఓవర్‌లో స్పిన్నర్ సాయికిశోర్ బ్రేక్ వేశాడు. సుదర్శన్ డైవ్ చేస్తూ క్యాచ్ అందుకోవాలనుకున్నా ఆ బంతి లక్కీగా పక్కనే ఉన్న కొట్జీ చేతుల్లో పడింది. దీంతో తొలి వికెట్‌కు 84 పరుగుల భాగస్వామ్యం ముగిసింది. ఆ తర్వాత స్పిన్నర్లు రషీద్, సాయి ఓవర్లలో రోహిత్ బౌండరీలతో ధాటిని కొనసాగించగా.. సూర్య సైతం కొట్జీ ఓవర్‌లో రెండు సిక్సర్లు బాదాడు. అదే ఓవర్‌లో సూర్య క్యాచ్‌ను కీపర్ కుశాల్ వదిలేశాడు. కానీ 13వ ఓవర్‌లో స్వీప్ షాట్‌కు వెళ్లి సూర్య అవుటయ్యాడు. అప్పటికే రెండో వికెట్‌కు 59 పరుగులు జత చేరాయి. అనంతరం డెత్ ఓవర్లలో వరుసగా రోహిత్, తిలక్ (25), నమన్ (9) వికెట్లను కోల్పోయినా.. చివరి ఓవర్‌లో కెప్టెన్ హార్దిక్ (22 నాటౌట్) మూడు సిక్సర్లతో 22 పరుగులు రాబట్టి స్కోరును 220ం దాటించాడు.

**స్కోరుబోర్డు**

ముంబై: రోహిత్ (సి) రషీద్ (బి) ప్రసిద్ధ్ 81, బెయిర్‌స్టో (సి) కొట్జీ (బి) సాయి కిశోర్ 47, సూర్యకుమార్ (సి) వాషింగ్టన్ (బి) సాయి కిశోర్ 33, తిలక్ (సి) మెండిస్ (బి) సిరాజ్ 25, హార్దిక్ (నాటౌట్) 22, నమన్ ధిర్ (సి) రషీద్ (బి) ప్రసిద్ధ్ 9, శాంట్నర్ (నాటౌట్) 0, ఎక్స్‌ట్రాలు: 11బీ మొత్తం: 20 ఓవర్లలో 228/5బీ వికెట్ల పతనం: 1-84, 2-143, 3-186, 4-194, 5-206బీ బౌలింగ్: సిరాజ్ 4-0-37-1, ప్రసిద్ధ్ 4-0-53-2, సాయి కిశోర్ 4-0-42-2, రషీద్ 4-0-31-0, కొట్జీ 3-0-51-0, వాషింగ్టన్ 1-0-7-0.

గుజరాత్: సాయి సుదర్శన్ (బి) గ్లీసన్ 80, గిల్ (ఎల్బీ) బౌల్ట్ 1, మెండిస్ (హిట్ వికెట్) (బి) శాంట్నర్ 20, వాషింగ్టన్ (బి) బుమ్రా 48, రూథర్‌ఫర్డ్ (సి) తిలక్ (బి) బౌల్ట్ 24, తెవాటియా (నాటౌట్) 16, షారుక్ (సి) సూర్య (బి) అశ్వనీ కుమార్ 13, రషీద్ (నాటౌట్) 0, ఎక్స్‌ట్రాలు: 6బీ మొత్తం: 20 ఓవర్లలో 208/6బీ వికెట్ల పతనం: 1-3, 2-67, 3-151, 4-170, 5-193, 6-208బీ బౌలింగ్: బౌల్ట్ 4-0-56-2, బుమ్రా 4-0-27-1, గ్లీసన్ 3.3-0-39-1, హార్దిక్ 3-0-37-0, శాంట్నర్ 1-0-10-1, నమన్ ధిర్ 1-0-9-0, అశ్వనీ కుమార్ 3.3-0-28-1.

# వన్డే చరిత్రలో ఇంగ్లాండ్ అరుదైన ఘనత




అంతర్జాతీయ వన్డే క్రికెట్ చరిత్రలో ఇంగ్లాండ్ చరిత్ర సృష్టించింది. సొంత గడ్డపై వెస్టిండీస్‌తో జరుగుతున్న వన్డే సిరీస్‌లో ఇంగ్లాండ్ అరుదైన ఘనత సాధించింది. గురువారం బర్మింగ్‌హామ్ వేదికగా విండీస్?తో తొలి మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్‌లో వెస్టిండీస్‌పై ఇంగ్లాండ్ 238 పరుగులు తేడాతో భారీ విజయం నమోదు చేసింది.ఈ మ్యాచ్?లో టాస్ ఓడి బ్యాటింగ్?కు దిగిన ఇంగ్లాండ్ ఆకాశమే హద్దుగా చెలరేగింది. బ్యాటర్లు ఎడాపెడా బౌండరీలు బాదుతూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారు. ఫలితంగా నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 400 పరుగుల భారీ స్కోర్ సాధించింది. బెన్? డకెట్ (60 పరుగులు), జో రూట్ (57 పరుగులు), హ్యారీ బ్రూక్ (58 పరుగులు), జకబ్ బెథెల్ (82 పరుగులు) హాఫ్ సెంచరీలతో అదరగొట్టారు. జెమ్మీ స్మిత్ (37), విల్ జాక్స్ (39) రాణించారు.అయితే ఇక్కడ గమనించాల్సి ఏంటంటే ఇంగ్లాండ్ జట్టులో ఏ ఒక్క బ్యాటర్ కూడా 100 పరుగుల మార్క్ అందుకోలేదు. ఇలా ఇన్నింగ్స్?లో ఒక్క సెంచరీ నమోదు చేయకుండా, 400 పరుగుల మార్క్ అందుకోవడం వన్డే చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం. అలాగే ఈ మ్యాచ్?లో ఏకంగా ఏడుగురు ప్లేయర్లు 30ం స్కోర్ సాధించారు. సింగిల్ జట్టులో ఏడుగురు 30 పరుగులు దాటడం కూడా ఇదే తొలిసారి. ఇలా విండీస్?తో తొలి మ్యాచ్?లోనే ఇంగ్లాండ్? రెండు వరల్డ్? రికార్డ్?లు ఖాతాలో వేసుకుంది. ఇక మ్యాచ్ విషయానికొస్తే, 401 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో దిగిన విండీస్ తేలిపోయింది. ఇంగ్లాండ్ బౌలర్ల దెబ్బకు 26.2 ఓవర్లలోనే 162 పరుగులు ఆలౌటైంది. దీంతో ఇంగ్లాండ్ 238 పరుగుల భారీ తేడాతో నెగ్గింది. జిమ్మి ఓవర్టన్, షకీబ్ మహ్మద్ తలో 3, ఆదిల్ రషీద్ 2, కార్స్, బెథెల్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. ఈ విజయంతో ఇంగ్లాండ్ మూడు వన్డేల సిరీస్?లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఇక రెండు జట్ల మధ్య రెండో వన్డే కార్డిఫ్ వేదికగా జూన్ 1న జరగనుంది. అంతర్జాతీయ వన్డే క్రికెట్? చరిత్రలో ఇంగ్లాండ్ చరిత్ర సృష్టించింది. సొంత గడ్డపై వెస్టిండీస్?తో జరుగుతున్న వన్డే సిరీస్?లో ఇంగ్లాండ్ అరుదైన ఘనత సాధించింది. గురువారం బర్మింగ్?హామ్? వేదికగా విండీస్?తో తొలి మ్యాచ్? జరిగింది. ఈ మ్యాచ్?లో వెస్టిండీస్?పై ఇంగ్లాండ్? 238 పరుగులు తేడాతో భారీ విజయం నమోదు చేసింది. ఈక్రమంలోనే ఇంగ్లాండ్ రెండు వరల్డ్? రికార్డులు సాధించింది. ఈ మ్యాచ్?లో టాస్ ఓడి బ్యాటింగ్?కు దిగిన ఇంగ్లాండ్ ఆకాశమే హద్దుగా చెలరేగింది. బ్యాటర్లు ఎడాపెడా బౌండరీలు బాదుతూ స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారు. ఫలితంగా నిర్ణీత 50 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 400 పరుగుల భారీ స్కోర్ సాధించింది. బెన్? డకెట్ (60 పరుగులు), జో రూట్ (57 పరుగులు), హ్యారీ బ్రూక్ (58 పరుగులు), జకబ్ బెథెల్ (82 పరుగులు) హాఫ్ సెంచరీలతో అదరగొట్టారు. జెమ్మీ స్మిత్ (37), విల్ జాక్స్ (39) రాణించారు.అయితే ఇక్కడ గమనించాల్సి ఏంటంటే ఇంగ్లాండ్ జట్టులో ఏ ఒక్క బ్యాటర్ కూడా 100 పరుగుల మార్క్ అందుకోలేదు. ఇలా ఇన్నింగ్స్?లో ఒక్క సెంచరీ నమోదు చేయకుండా, 400 పరుగుల మార్క్ అందుకోవడం వన్డే చరిత్రలో ఇదే తొలిసారి కావడం విశేషం. అలాగే ఈ మ్యాచ్?లో ఏకంగా ఏడుగురు ప్లేయర్లు 30ం స్కోర్ సాధించారు. సింగిల్ జట్టులో ఏడుగురు 30 పరుగులు దాటడం కూడా ఇదే తొలిసారి. ఇలా విండీస్?తో తొలి మ్యాచ్?లోనే ఇంగ్లాండ్? రెండు వరల్డ్? రికార్డ్?లు ఖాతాలో వేసుకుంది.ఇక మ్యాచ్ విషయానికొస్తే, 401 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో దిగిన విండీస్ తేలిపోయింది. ఇంగ్లాండ్ బౌలర్ల దెబ్బకు 26.2 ఓవర్లలోనే 162 పరుగులు ఆలౌటైంది. దీంతో ఇంగ్లాండ్ 238 పరుగుల భారీ తేడాతో నెగ్గింది. జిమ్మి ఓవర్టన్, షకీబ్ మహ్మద్ తలో 3, ఆదిల్ రషీద్ 2, కార్స్, బెథెల్ చెరో 1 వికెట్ దక్కించుకున్నారు. ఈ విజయంతో ఇంగ్లాండ్ మూడు వన్డేల సిరీస్?లో 1-0 ఆధిక్యంలోకి దూసుకెళ్లింది. ఇక రెండు జట్ల మధ్య రెండో వన్డే కార్డిఫ్ వేదికగా జూన్ 1న జరగనుంది.


# సీఎస్‌కే వదిలేసే ఆటగాళ్ల జాబితా సిద్ధం




ఐపీఎల్ 2025 సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్(సీఎస్‌కే) తీవ్రంగా నిరాశపరిచింది. భారీ అంచనాలతో బరిలోకి దిగిన సీఎస్‌కే లీగ్ దశలోనే ఇంటి ముఖం పట్టింది. భారీ విజయంతో ఈ సీజన్‌ను ప్రారంభించిన సీఎస్‌కే ఆ తర్వాత వరుస పరాజయాలతో చతికిల పడింది. 14 మ్యాచ్‌ల్లో 4 మ్యాచ్‌లు మాత్రమే గెలిచి పాయింట్స్ టేబుల్‌లో అట్టడుగు స్థానంలో నిలిచింది. ఐపీఎల్ చరిత్రలోనే వరుసగా రెండు సీజన్లలో ప్లే ఆఫ్స్ సీఎస్‌కే ప్లే ఆఫ్స్ చేరకపోవడం ఇదే తొలిసారి. బ్యాటింగ్ వైఫల్యంతో పాటు గాయాల బెడద ఆ జట్టు విజయవకాశాలను దెబ్బతీసింది. ముఖ్యంగా రవిచంద్రన్ అశ్విన్, రాహుల్ త్రిపాఠి, దీపక్ హుడా, విజయ్ శంకర్‌తో పాటు ధోనీ వైఫల్యం సీఎస్‌కే కొంపముంచింది. కెప్టెన్ రజత్ పటీదార్ గాయంతో టోర్నీకి దూరమవ్వడం కూడా సీఎస్‌కేకు నష్టం చేసింది. ఈ సీజన్ వైఫల్యం నేపథ్యంలో సీఎస్‌కే జట్టులో భారీ మార్పులు చేసే అవకాశం ఉంది. ముఖ్యంగా నలుగురి ఆటగాళ్లను వదిలేసే అవకాశం ఉంది. ధోనీ రిటైర్మెంట్ ప్రకటిస్తే అతను కూడా జట్టుకు దూరం కానున్నాడు. రిటైర్మెంట్‌పై ఇంకా నిర్ణయం తీసుకోలేదని, మరో ఐదు నెలల తర్వాత తన నిర్ణయాన్ని వెల్లడిస్తానని ధోనీ చెప్పాడు.ఐపీఎల్ 2025 మెగా వేలంలో రాహుల్ త్రిపాఠిని సీఎస్‌కే రూ. 3.25 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. మిడిలార్డర్‌లో కీలకమవుతాడని సీఎస్‌కే భావించగా.. అతను 5 మ్యాచ్‌ల్లో 11 సగటుతో 55 పరుగులే చేసి తీవ్రంగా నిరాశపరిచాడు. పేలవ ఫామ్‌తో తుది జట్టులో చోటు కూడా కోల్పోయాడు. సీఎస్‌కే విడుదల చేసే ఆటగాళ్ల జాబితాలో రాహుల్ త్రిపాఠి తొలి స్థానంలో ఉంటాడు. ఐపీఎల్ 2025 మెగా వేలంలో దీపక్ హుడాను సీఎస్‌కే రూ. 1.70 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసింది. కానీ అతను 7 మ్యాచ్‌ల్లో 6.20 సగటుతో 31 పరుగులే చేసి తీవ్రంగా నిరాశపరిచాడు. వరుసగా అవకాశాలు ఇచ్చినా.. సీఎస్‌కే మేనేజ్‌మెంట్ నమ్మకాన్ని నిలబెట్టుకోలేకపోయాడు. లోకల్ ప్లేయర్, పేస్ ఆల్‌రౌండర్ అని రూ. 1.25 కోట్లకు కొనుగోలు చేసిన విజయ్ శంకర్ కూడా జట్టుకు భారంగా మారాడు. 6 మ్యాచ్‌ల్లో 118 పరుగులే చేశాడు. జిడ్డు బ్యాటింగ్‌తో అభిమానులను విసిగించాడు. ఒక్క ఓవర్ కూడా బౌలింగ్ చేయలేదు. విజయ్ శంకర్‌కు కూడా సీఎస్‌కే ఉద్వాసన పలకనుంది.ఐపీఎల్ 2025 మెగా వేలంలో రూ. 9.75 కోట్ల భారీ ధరకు కొనుగోలు చేసిన రవిచంద్రన్ అశ్విన్ కూడా చేతులెత్తేసాడు. సుదీర్ఘం కాలం తర్వాత సీఎస్‌కేలోకి రీఎంట్రీ ఇచ్చిన అశ్విన్.. జట్టు విజయాల్లో కీలక పాత్ర పోషిస్తాడని అంతా భావించారు. కానీ అతను 9 మ్యాచ్‌ల్లో 9.13 ఎకానమీతో 7 వికెట్లు మాత్రమే తీసాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన అశ్విన్‌ను కూడా సీఎస్‌కే వదిలేసే అవకాశాలు ఉన్నాయి.అనామక ప్లేయర్‌గా ఈ సీజన్ ఆడిన ధోనీ.. రుతురాజ్ గైక్వాడ్ దూరమవ్వడంతో జట్టును నడిపించాడు. 14 మ్యాచ్‌ల్లో 24.50 సగటుతో 196 పరుగులు చేశాడు. అయితే అతని జిడ్డు బ్యాటింగ్ కొన్ని మ్యాచ్‌ల్లో సీఎస్‌కే విజయవకాశాలు దెబ్బతీసింది.

# ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్ లో వరల్డ్ రికార్డ్

## జ్యోతి యర్రాజీ వరుసగా రెండో స్వర్ణం




ఆసియా అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ లో భారత్ అదరగొడుతోంది. గురువారం ఒక్కరోజే భారత అథ్లెట్లు మూడు స్వర్ణాలు సాధించగా, మొత్తం ఆరు పతకాలు వచ్చాయి. తెలుగమ్మాయి జ్యోతి యర్రాజి వరుసగా రెండో స్వర్ణం సాధించింది. అవినాశ్ సాబ్లే, జ్యోతి యర్రాజి, కుంజా రజితతో కూడిన భారత మహిళల రిలే జట్టు స్వర్ణం కైవసం చేసుకుంది. లాంగ్ జంప్ లో అన్సీ సోజన్ రజతం నెగ్గగా, శైలిసింగ్ కాంస్య పతకం సాధించింది. భారత పురుషుల రిలే టీమ్ రజతం నెగ్గింది.విశాఖకి చెందిన భారత క్రీడాకారిణి జ్యోతి యర్రాజీ ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ లో సత్తా చాటుతూ వరుసగా రెండో స్వర్ణం సాధించింది. 100 మీటర్ల హర్డిల్స్ లో జ్యోతి యర్రాజీ బంగారం ఒడిసిపట్టింది. కేవలం 12.96 సెకన్లలో ముగించి రికార్డ్ టైమింగ్ తో స్వర్ణం కొల్లగొట్టింది. 2022లో చైనాకు చెందిన సున్ యువీ, 1998లో కజకిస్తాన్‌కు చెందిన ఓల్గా షిషిజినాల పేరిట ఉన్న 13.04 సెకన్ల ఛాంపియన్‌షిప్ రికార్డును జ్యోతి యర్రాజీ బద్దలుకొట్టింది. కాగా, 2023లో జరిగిన ఆసియా అథ్లెటిక్స్ ఛాంపియన్‌షిప్ లో జ్యోతి యర్రాజి స్వర్ణం సాధించింది. 100 మీటర్ల హర్డిల్స్ ను కేవలం 13.09 సెకన్లలో పూర్తి చేసింది. ఈ విభాగంలో 2 లేక అంతకంటే ఎక్కువసార్లు స్వర్ణం సాధించిన అయిదో మహిళా అథ్లెట్‌గా నిలిచింది. పథకం గురించి, స్వర్ణం గురించి ఆలోచిస్తే కంగారు మొదలువుతుంది. అందుకే బెస్ట్ టైమింగ్ తో లక్ష్యాన్ని పూర్తిచేయడంపై ఫోకస్ చేయడంతో ఇది సాధ్యమైందని స్వర్ణం నెగ్గిన తరువాత జ్యోతి అన్నారు.

# గత చిత్రాలకూ గద్దర్ అవార్డులు

## 2014 నుంచి 2023 వరకు విడుదలైన సినిమాల ఎంపిక

తెలంగాణ ప్రభుత్వం అందించనున్న గద్దర్ అవార్డులపై ప్రముఖ సినీనటుడు, జ్యూరీ ఛైర్మన్ మురళీమోహన్ వివరాలు వెల్లడించారు. ఎఫ్‌డీసీ ఛైర్మన్, నిర్మాత దిల్‌రాజుతో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. 2014 నుంచి 2023 వరకు విడుదలైన సినిమాలకు గద్దర్ అవార్డులను ప్రకటించారు. ఏడాదికి మూడు చిత్రాల చొప్పున ఉత్తమ సినిమాలకు అవార్డులను వెల్లడించారు. 2014 జూన్ 2 నుంచి సెన్సార్ అయిన సినిమాలను పరిగణనలోకి తీసుకున్నట్లు చెప్పారు. వీటితోపాటు- సినీ రంగానికి సేవలు అందించిన వారికి ఆరు ప్రత్యేక అవార్డులు ఇస్తున్నట్లు- తెలిపారు. ప్రజాకవి, దివంగత కాళోజీకి స్పెషల్ జ్యూరీ అవార్డును ప్రకటించారు. 2014 సంవత్సరానికి ప్రథమ ఉత్తమ చిత్రం: రన్ రాజా రన్, రెండో ఉత్తమ చిత్రం: పాఠశాల, మూడో ఉత్తమ చిత్రం : అల్లుడు శీనునడు ఎంపిక చేశారు. 2015లో ప్రథమ ఉత్తమ చిత్రం: రుద్రమదేవి,రెండో ఉత్తమ చిత్రం: కంచె,మూడో ఉత్తమ చిత్రం: శ్రీమంతుడు, ఎంపికయ్యింది.




2016లో ప్రథమ ఉత్తమ చిత్రం: శతమానం భవతి,రెండో ఉత్తమ చిత్రం: పెళ్ళి చూపులు, మూడో ఉత్తమ చిత్రం: జనతా గ్యారేజ్ ఎంపికయ్యాయి. 2017లో ప్రథమ ఉత్తమ చిత్రం: బాహుబలి 2,రెండో ఉత్తమ చిత్రం: ఫిదా,మూడో ఉత్తమ చిత్రం: ఘాజీ ఎంపికయ్యాయి. 2018లో ప్రథమ ఉత్తమ చిత్రం: మహానటి రెండో ఉత్తమ చిత్రం: రంగస్థలం, మూడో ఉత్తమ చిత్రం: కేరాఫ్ కంచరపాలెం ఎంపికయ్యాయి.

2019లో ప్రథమ ఉత్తమ చిత్రం: మహర్షి, రెండో ఉత్తమ చిత్రం: జెర్సీ, మూడో ఉత్తమ చిత్రం: మల్లేశం ఎంపికయ్యాయి. 2020లో ప్రథమ ఉత్తమ చిత్రం: అల వైకుంఠపురములో..రెండో ఉత్తమ చిత్రం: కలర్ ఫొటో

మూడో ఉత్తమ చిత్రం: మిడిల్ క్లాస్ మెలొడీస్‌ను ఎంపిక చేశారు. 2021లో ప్రథమ ఉత్తమ చిత్రం: ఆర్‌ఆర్‌ఆర్, రెండో ఉత్తమ చిత్రం: అఖండ, మూడో ఉత్తమ చిత్రం: ఉప్పెనలను ఎంపిక చేశారు. 2022లో

ప్రథమ ఉత్తమ చిత్రం: సీతారామం, రెండో ఉత్తమ చిత్రం: కార్తికేయ 2,మూడో ఉత్తమ చిత్రం: మేజర్

ఎంపికయ్యాయి. 2023లో ప్రథమ ఉత్తమ చిత్రం: బలగం ,రెండో ఉత్తమ చిత్రం: హనుమాన్.,మూడో ఉత్తమ చిత్రం: భగవంత్ కేసరి ఎంపికయ్యాయి.

ఆరు ప్రత్యేక అవార్డులివే..

ఎన్టీఆర్ నేషనల్ ఫిల్మ్ అవార్డు: నందమూరి బాలకృష్ణ
పైడి జైరాజ్ ఫిల్మ్ అవార్డు: మణిరత్నం
బీఎన్ రెడ్డి ఫిల్మ్ అవార్డు: సుకుమార్
నాగిరెడ్డి – చక్రపాణి ఫిల్మ్ అవార్డు: అట్లూరి పూర్ణచంద్రరావు
కాంతారావు ఫిల్మ్ అవార్డు: విజయ్ దేవరకొండ
రఘుపతి వెంకయ్య ఫిల్మ్ అవార్డు: యండమూరి వీరేంద్రనాథ్



## బాలకృష్ణకు ఎన్టీఆర్ అవార్డు...

### అదృష్టగా భావిస్తున్నానన్న బాలయ్య

తెలంగాణ ప్రభుత్వం పదకొండేళ్ల తర్వాత సినిమా అవార్డులను గద్దర్ పేరుతో ప్రకటించిన సంగతి తెలిసిందే. తాజాగా 2014 నుంచి 2023 వరకు ఉత్తమ చిత్రాలకు అవార్డులను ప్రకటించారు. ఇందులోనే స్పెషల్ అవార్డులుగా ఆరు అవార్డులను ప్రకటించారు. అందులో ఎన్టీఆర్ జాతీయ అవార్డును నందమూరి బాలకృష్ణకు ప్రకటించారు. ఈ అవార్డుపై బాలకృష్ణ స్పందించారు. ఎన్టీఆర్ అవార్డు రావడం తన అదృష్టంగా భావిస్తున్నానని తెలిపారు. 'ఓవైపు ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు జరుగుతున్నాయి. ఇంకో వైపు ఎన్టీఆర్ నట ప్రస్థానానికి 75 ఏళ్లు పూర్తయిన అమృత ఘడియాలు ఉన్నాయి. ఇలాంటి అద్భుతమైన సమయంలో 'ఎన్టీఆర్ జాతీయ అవార్డు' నాకు రావడం నా అదృష్టంగా భావిస్తున్నాను. ఆ దేవుడి వరంగా, నాన్నగారి ఆశీస్సులుగా అనుకుంటు-న్నాను. ఇంతటి ప్రతిష్టాత్మకమైన అవార్డుకు నన్ను ఎంపిక చేసిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు. సీఎం రేవంత్ రెడ్డి గారికి, జ్యూరీకి ధన్యవాదాలు. ప్రపంచ నలమూలలా ఉన్న తెలుగు ప్రజలు నన్ను దీవించడం వల్లే నాకు ఈ అవార్డు వచ్చిందని అనుకుంటు-న్నాను. మీ ప్రేమ, అనురాగం నా మీద ఎప్పటికీ ఇలాగే ఉండాలని కోరుకుంటు-న్నాను' అని బాలకృష్ణ ఎమోషనల్ గా స్పందించారు.



## తెలుగమ్మాయి టాలెంట్ ను గుర్తించిన తెలంగాణ ప్రభుత్వం

ఆరడుగుల అందగత్తె ఫరియా అబ్దుల్లా టాలీవుడ్ లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. అందం, నటనతో పాటూ అమ్మడికి అన్ని విషయాల్లోనూ టాలెంట్ ఉంది. తాజాగా గద్దర్ తెలంగాణ ఫిల్మ్ అవార్డ్స్ 2024లో ఫరియా స్పెషల్ జ్యూరీలో అవార్డు దక్కించుకుంది. ఈ విషయాన్ని జ్యూరీ వెల్లడించగానే ఫరియా ఎంతో ఎమోషనల్ అవుతూ సోషల్ మీడియాలో తన ఆనందాన్ని పంచుకుంది. తెలంగాణ ప్రభుత్వం తాజాగా రాష్ట్ర చలనచిత్ర అవార్డుల విజేతలను అనౌన్స్ చేసింది. ప్రముఖ విప్లవ గాయకుడు గద్దర్ జ్ఞాపకార్థంగా తెలంగాణ ప్రభుత్వం అతని పేరుని ఈ అవార్డులకు పెట్టింది. సినీ ఇండస్ట్రీలోని కొత్త టాలెంట్ ను గౌరవించడమే లక్ష్యంగా ఈ అవార్డుల వేడుక జూన్ 14న హైదరాబాద్ లో ఎంతో ఘనంగా సెలబ్రిటీల మధ్య జరగనుంది. అయితే అవార్డు విజేతల్లో మత్తు వదలరా2 లో ఫరియా పాడిన నక్కో మామా అనే ర్యాప్ సాంగ్ కు అవార్డు దక్కింది. మత్తు వదలరా2 సర్‌ప్రైజింగ్ బ్లాక్ బస్టర్ గా నిలవగా, ఆమె పాడిన ఈ ర్యాప్ సాంగ్ ఓ స్పెషల్ సాంగ్ గా మారింది. ఈ విషయంలో ఫరియా తన సంతోషాన్ని షేర్ చేసుకుంటూ ఈ అవార్డు వచ్చినందుకు చాలా ఆనందంగా ఉందని, ఈ అవార్డు ఇచ్చినందుకు గద్దర్ అవార్డుల జ్యూరీకి ధన్యవాదాలని, దీనికి కారణమైన మత్తువదలరా2 టీమ్ కు డైరెక్టర్ రితేష్ రాణాకు, మ్యూజిక్ డైరెక్టర్ కాలభైరవకు థ్యాంక్స్ చెప్పింది. ఈ అవార్డు వచ్చాక అందరి దృష్టి ఫరియాపై ఉన్నప్పటికీ ఆమె మాత్రం చాలా వినమ్రంగా ఉంటూనే కేవలం సోషల్ మీడియాలో ఒక పోస్ట్ ద్వారా తన ఆనందాన్ని షేర్ చేసుకుంది. ఈ నోట్ లో తనతో పాటూ అవార్డులు వచ్చిన మిగిలిన విజేతలకు కూడా ఆమె కంగ్రాట్యులేషన్స్ చెప్పగా, ఇలాంటి అవార్డులు ఆర్టిస్టుల నుంచి ఇంకా బెస్ట్ వర్క్ ను బయటకు తీసుకొస్తాయని చెప్పింది.

## శ్రీలీల బౌన్స్ బ్యాక్ అవుతుందా..?

ధమాకాతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చిన శ్రీలీల ఆ సినిమాతోనే ఓవర్ నైట్ స్టార్ హీరోయిన్ గా మారింది. అప్పటి నుంచి స్టార్ ఛాన్స్ లతో అదరగొట్టేస్తున్న అమ్మడు ప్రతి సినిమాతో తనను అభిమానిస్తున్న ఆడియన్స్ ను సర్ ప్రైజ్ చేస్తూనే వస్తుంది. హీరోయిన్ గా నటించడం అందరు చేస్తారు కానీ హీరోలతో ఈక్వల్ గా డ్యాన్స్ చేసే కథానాయికలు చాలా తక్కువ మంది ఉన్నారు. వారిలో శ్రీలీల పేరు బాగా వినిపిస్తుంది. స్టార్ ఛాన్స్ లు వచ్చాయి కానీ వాటి ఫలితాల వల్ల శ్రీలీల కాస్త వెనకపడింది. గుంటూరు కారం తర్వాత పెద్దగా అవకాశాలు అందుకోని శ్రీలీల నెక్స్ట్ సినిమాల విషయంలో కాస్త జాగ్రత్త వహిస్తుంది. ప్రస్తుతం అమ్మడు మాస్ మహారాజ్ రవితేజతో మాస్ జాతార సినిమా చేస్తుంది. ఈ సినిమాతో మరోసారి ధమాకాని మించిన హిట్ అందుకోవాలని చూస్తుంది అమ్మడు. ఇక నెక్స్ట్ బాలీవుడ్ లో కూడా అక్కడ యువ హీరో కార్తీక్ ఆర్యన్ తో సినిమా చేస్తుంది అమ్మడు. ఆ సినిమా టీజర్ తోనే బీ టౌన్ ఆడియన్స్ కి దగ్గరైంది శ్రీలీల. ఆషికి ఫ్రాంచైజీలో భాగంగా ఆషికి 3 గా వస్తున్న ఈ సినిమా మీద శ్రీలీల కూడా చాలా హోప్స్ పెట్టుకుంది. ఐతే ఈ సినిమాలతో శ్రీలీల తిరిగి బౌన్స్ బ్యాక్ అవ్వాలని చూస్తుంది. తన యాక్టింగ్ టాలెంట్ తో ఇప్పటికే మంచి గుర్తింపు తెచ్చుకున్న శ్రీలీల నెక్స్ట్ సినిమాలతో హిట్ ట్రాక్ ఎక్కాలని చూస్తుంది. తెలుగు, హిందీలోనే కాదు తమిళ్ లో కూడా శ్రీలీల శివ కార్తికేయన్ తో పరాశక్తి సినిమాలో నటిస్తుంది. ఆ సినిమా మీద కూడా ఆడియన్స్ లో మంచి బజ్ ఉంది. తప్పకుండా రాబోతున్న ఈ సినిమాలు శ్రీలీలకు మంచి క్రేజ్ తెచ్చేలా ఉన్నాయి.



Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463